ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 23, మార్చి 2025 16 పేజీలు




## భద్రాద్రి రామయ్య కల్యాణానికి రండి ..!

-డి.సీఎం భట్టి, మంత్రులు పొంగులేటి, తుమ్మల,పొన్నంలకు ఆహ్వానం



2వ పేజీలో...

# డబుల్ బెడ్రూం ఇండ్లకు.. కాంగ్రెస్ కొర్రీ

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త : పూరైన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు పేదలకు పంపిణీ చేయక శిథిలావస్థకు చేరుతున్నాయి. అసంపూర్తి నిర్మాణాలు, మొండిగోడలతో దర్శనమిస్తున్నాయి. అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెబుతున్న ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మాణం పూర్తయిన ఇండ్లను సైతం పంచలేకపోతుంది. ఉమ్మడి జిల్లాలోని డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల కాలనీల దుస్థితి ఇది.

2వ పేజీలో...

## పిచ్చిమొక్కలు, ముళ్ల చెట్లతో నిండిపోయిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు

**డబుల్‌బెడ్ రూమ్ ఇండ్ల కోసం లబ్దిదారులు ఎదురుచూపులు**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించి అర్హులైన పేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు కట్టిస్తామని చెప్పి అరకొరగా నిర్మాణాలు ప్రారంభించింది. వాటిలో కొన్ని పూర్తి చేసి మరికొన్ని పునాదుల దశలోనూ ఇంకొన్ని స్లాబ్‌లు మాత్రమే వేసి వదిలేసింది. నియోజకవర్గానికి వెయ్యి ఇండ్లను సైతం నిర్మించలేకపోయింది. ఒక్కొక్క ఇంటి నిర్మాణ వ్యయం భారీగా ఉండటంతో









# ఆపరేషన్ హిడ్మా!

## ముందుకు కదులుతున్న బలగాలు



2వ పేజీలో...

**దండకారణ్యంలో విస్తృత కూబింగ్**

**125 ఆదివాసీ గ్రామాలపై గస్తీమావోల కదలికలు**

**స్థావరాలపై ధర్మల్ ఇమేజింగ్ సిస్టం ( కెమెరా) సెర్చింగ్ నిఘా**

**ఆంధ్ర ఒరిస్సా తెలంగాణా బోర్డర్లపై ప్రత్యేక దృష్టి**

చర్ల : మార్చి 23, (ప్రభాతవార్త) గడిచిన మూడు దశాబ్ధాల కాలంలో దండకారణ్యాన్ని గుప్పట్లో పెట్టు చత్తీస్‌గఢ్ ప్రభుత్వంతో పాటు సామాంతర పాలన నడిపిన మావోయిస్టు పార్టీకి నేడు గడ్డు పరిస్థితులు ఎదురౌతున్నాయి. ఏడాదిన్న కాలంలో మావోయిస్టు కంచుకోటలకు బీటలు వారుతున్నాయి. కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం మావోయిస్టు రహిత "భారత్ " లక్షం చేసుకోని

# పంచాయతీ స్థాయిలో మళ్లీ రెవెన్యూ వ్యవస్థ

**ఉమ్మడి జిల్లాలో 350 మంది జిపివోలు**

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:
రెవెన్యూశాఖలో కొత్తగా గ్రామపాలన అధికారులు వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మొదట విడతగా 350 మందిని నియమించే అవకాశం తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 41 ద్వారా జిపివో వ్యవస్థను ఏర్పాటు చేస్తూ శనివారం నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి ఖమ్మంజిల్లాలో 990 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వాటిలో 589 గ్రామపంచా యతీలు ఖమ్మం జిల్లాలోను 481 పంచాయ తీలు భద్రాద్రి

2లో...

# పడిపోతున్న.. మిర్చి ధరలు

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి
రైతు సంఘాలు మిర్చి రైతుల వరుస ఆందోళనలతో మొన్నటి వరకు క్వింటా మిర్చి 14 వేలకు తగ్గకుండా మార్కెట్ కమిటీ చూడగలిగింది. కానీ గత నాలుగు ఐదు రోజులుగా 14 వేలకు దిగువకు పడిపోయి శుక్రవారం క్వింటా ఫైన్ క్వాలిటీ

**క్వింటా మిర్చి రూ.13,400 మాత్రమే**

**మార్కెట్‌కు వచ్చిన 60 వేల బస్తాల మిర్చి**



2వ పేజీలో...

# డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లకు కాంగ్రెస్ కొర్రీ

**(మొదటి పేజీ తరువాయి..)**

పేదలందరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇవ్వలేక నిర్మాణం పూర్తయిన వాటిలో కొందరికి ఇస్తే మిగిలిన లబ్దిదారులు ప్రభుత్వంపై కన్నెర్ర చేస్తారనే భయంతో పూర్తయిన ఇండ్లను సైతం పంచడానికి భయపడింది. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పదిహేడు నెలలు గడుస్తున్నా పూర్తయిన ఇండ్లను పంచడంలో మీన మేషాలు లెక్కిస్తోంది. గృహ నిర్మాణ శాఖ మంత్రి జిల్లాకు చెందిన వారై ఉండి కూడా పట్టించుకోకపోవడంతో పూర్తయిన ఆ ఇండ్లు ముళ్ల కంపలతో, పిచ్చి మొక్కలు మొలిసి ఎందుకు పనికిరాకుండా దర్శనమిస్తున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో 12536 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేసి నిర్మాణాన్ని ప్రారంభించింది. అందులో 50శాతం పూర్తయిన ఇండ్లను కూడా పంచలేకపోయింది. మంజూరైన మొత్తం ఇండ్లలో 4029 ఇండ్లు వివిధ దశలో నిర్మాణం కాకుండానే వదిలేశారు. మరికొన్ని చోట్ల పునాదులు తీసి పునాదులకే పరిమితం అవ్వగా మరికొన్ని ఇండ్లు స్లాబ్‌లకు వరకు మాత్రమే పూర్తి చేసి వదిలేశారు. అలాగే చిన్న చిన్న పనులు చేయాల్సిన ఇండ్లు 1000 వరకు ఉన్నాయి. ఈ ఇండ్లను పూర్తి చేసి లబ్దిదారులకు ఇవ్వడం లేదు. జిల్లాలోని మంత్రులు ఉమ్మడి జిల్లాకు చెందిన అన్ని నియోజకవర్గాల్లో నిర్మాణ దశలో ఉన్న ఇండ్లను వెంటనే పూర్తి చేస్తామని పూర్తయిన ఇండ్లను పంపిణీ చేస్తామని ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేకపోయారు. జిల్లాలోని ఖమ్మం,పాలేరు, మధిర,వైరా,సత్తుపల్లి నియోజకవర్గాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిస్థితి శిధిలావస్థకు చేరుతున్నాయి. వాటితో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం, భద్రాచలం, పినపాక, అశ్వరావుపేట, ఇల్లందు నియోజకవర్గాల్లో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల దుస్థితి అలాగే ఉంది. డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల పంపిణీ సంపూర్ణంగా పూర్తయ్యేకే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూడుకుంటామని చెప్పిన ప్రభుత్వం వాటి ఊసే ఎత్తడం లేదు. ఆ ఇండ్లను అలాగే ఉంచి ఇందిరమ్మ ఇండ్లకోసం సర్వేల పేరుతో హడాహుడి చేస్తున్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలోని పాత కొత్తగూడెం, పినపాక నియోజకవర్గంలోని మామిళ్లవాయి గ్రామం మంత్రి నియోజకవర్గమైన పాలేరు నియోజకవర్గంలోని సింగారెడ్డిపాలెం, శంకరగిరి తండ మంద్రాజుపల్లి గ్రామాలలో నిర్మించిన ఇండ్లు ప్రారంభానికి నోచుకోవడం లేదు. లబ్దిదారులను లాటరీ ద్వారా ఎంపిక చేస్తామని మాటలు మాత్రం చెబుతున్నారని కాని పంపిణీ చేయడం లేదు. ఫలితంగా ఆ ఇండ్లకు ఉన్న కిటికిలు తలుపులు దర్వాజలు, ఎవరు పట్టించుకోకపోవడంతో ఊసిపోయి దర్శనమిస్తున్నాయి.

ఖమ్మం కార్పొరేషన్, కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో అలాగే ఇతర జిల్లాలోను మరో 5 మున్సిపాలిటీల్లో రేకుల షెడ్లకు సైతం అంతులేని అద్దె పలుకుతోంది. సామాన్యులు అద్దె కట్టలేక ఇబ్బంది పడుతున్నారు. డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు కట్టిన ఇవ్వకపోవడంతో ఎంపికైన లబ్దిదారులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన ఇండ్లు పేదల ఆవాసాలకు ఉపయోగపడకుండా శిధిలావస్థకు చేరుతున్న దశలో వాటిని సత్వరమే పంపిణీ చేయాలని లబ్దిదారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఇవి కాక మంజూరైన మిగిలిన ఇండ్లు కాగితాలకే పరిమితమయ్యాయి. గత ప్రభుత్వం గృహ నిర్మాణ శాఖలో అక్రమాలు చోటు చేసుకున్నాయనే ఆలోచనతో ఆ శాఖను రద్దు చేసింది. ఆశాఖలోని ఉద్యోగులను వివిధ డిపార్ట్‌మెంట్లకు బదిలీ చేసింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి గృహ నిర్మాణశాఖను పునరుద్ధరించింది. ఇప్పటికైనా పూర్తయిన ఇండ్లను లబ్దిదారులకు పంపిణీ చేసి గూడు వసతి కల్పించాలని కోరుతున్నారు.

### పదిహేను ఏళ్లుగా అద్దె ఇంట్లోనే నివాసం - పసుపులేటి రంగయ్య (సింగిరెడ్డిపాలెం గ్రామము, నేలకొండపల్లి మండలం)



సొంత ఇల్లు లేక దాదాపు పదిహేనుళ్లుగా జీవనం కొన సాగిస్తున్నాం. తా ము నిరుపేద కుటుం బం, ఇద్దరు పిల్లల, భార్య నేను ఇరుకు ఇంట్లో అద్దెకు ఉంటున్నాం. ప్రభుత్వం పక్కా ఇళ్లు వస్తుందని ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నాం. కాని సొంతింటి కలవేరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అయినా డబుల్‌బెడ్ రూం ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి తమకు ఇల్లు ఇవ్వాలని వేడుకున్నారు.

– ఉమ్మడి జిల్లాలో డబుల్ బెడ్ రూం ఇండ్ల వివరాలు –

| వివరాలు | ఖమ్మం | కొత్తగూడెం |
|---|---|---|
| టెండర్లు పిలిచినవి | 7229 | 5307 |
| నిర్మాణం ప్రారంభం కానివి | 467 | 128 |
| నిర్మాణాలు పూర్తయినవి | 5939 | 2973 |
| నిర్మాణంలో నిలిచిపోయినవి | 2000 | 2206 |
| పంపిణీకి సిద్ధంగా ఉన్నవి | 606 | 214 |

# ఆపరేషన్ !! హిడ్మా

**(మొదటి పేజీ తరువాయి..)**

ఆపరేషన్ కగార్ చేపట్టింది. ఆపరేషన్ కగార్ లో భాగంగా భద్రతా బలగాలు మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా చేసుకొని ముందుకు కదులుతు న్నాయి. ఈ క్రమంలో వరస ఎన్ కౌంటర్లు జరుగుతున్నాయి. అబూజ్ మఢ్ అటవి ప్రాంతాన్ని షెల్టర్ జోన్ చేసుకొని మావోయిస్టు ఉద్యమాన్ని నడిపించారు. నేడు ఆ ప్రాంతంలో ఉద్యమానికి గడ్డు పరిస్థితులు ఎదురౌతున్నాయి. నాలుగు సింగపూర్ దేశాలు కలిస్తే ఎంత భూభాగం అయితే ఉంటుందో ఒక్క అబూజ్ మఢ్ అటవి ప్రాంతం అంత ఉంటుంది. అంతటి భూభాగం లో సెర్చ్ ఆపరేషన్ భద్రతా బలగాలకు సవాళ్లతో కూడిన విషయమే..కాగా కేంద్ర హోంశాఖ మంత్రి రెండురోజుల క్రితం బీజాపూర్ దంతెవాకాంకేర్ నారాయణపూర్ జిల్లాల అటవి ప్రాంతంలో విడివిడిగా జరిగిన ఎన్ కౌంటర్ లో ముప్పై మంది మృతిచెందిన సంఘటన నేపద్యం లో ఆ సంఘటనపై ఎక్స్ మరో సారి పోస్టు చేసారు. మావోల ఏరివేత కు గతంలో మార్చి 26 డెడ్ లైన్ పెట్టిన ఆయన మరో ఐదు రోజులు గడువు పెంచారు. మొదట మావోయిస్టు అగ్రనేతలను టార్గెట్ చేసి హత మరిస్తే క్రింది స్థాయి కేడర్ లో నిరుత్సాహం నిస్సాయతలతో అధిక శాతం లొంగుబాట్లు జరిగి ఉద్యమం నీరుగారుతుందని బావన అందుకే అదిశగా అడుగులు వేస్తున్నారు. ఈ కోవలో ప్రధానంగా హిడ్మాపై గురిపెట్టారు.

**ఆపరేషన్ హిడ్మా..**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కొరకరాని కొయ్యగా మారిన మోస్టు వాంటెడ్ మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు మాద్వి హిడ్మా !! హిడ్మాలు అలియాస్ సంతోష్ నిఘా వర్గాలు ప్రధానంగా గురిపెట్టాయి. నక్సల్స్ ఉద్యమానికి వెన్నుదన్నుగా ఉన్న (పిఎల్ జిఏ పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ) బలగాలకు హిడ్మానే నాయకత్వం వహిస్తున్నాడు. యుద్దం తంత్రంలో ఆరితేరిన నేతగా గుర్తింపు పొందాడు... భద్రతా బలగాలపై బస్తర్ అటవీ ప్రాంతంలో జరిగిన 26 సంఘటనకు హిడ్మా నేతృత్వంలోనే జరిగినవి కావడం గమనార్హం.. అటువంటి మోస్టువాంటెడ్ హిడ్మా పైనే ప్రధా నంగా నిఘావర్గాలు భద్రతా బలగాలు కన్నేసాయి.

**హిడ్మా నేపద్యం**

చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని దక్షణ బస్తర్ లోని పువ్వర్తి (పూర్వీ) గ్రామంలో 1981జన్మించాడు. పదవ తరగతి వరకు చదువుకున్న ఆయన గ్రామంలోకి వచ్చి విప్లవ గీతాలు ఆలపించే మావోయిస్టుల పట్ల ఆకర్షితుడై పార్టీలో చేరాడు. పదహారేళ్ల ప్రాయంలో ఉద్యమ ప్రస్థానాన్ని ఆరంభించిన హిడ్మా అంచెలంచెలుగా ఎదిగాడు. మొదట పిఎల్ జిఏ సభ్యుడుగా ఉద్యమాన్ని ప్రారంభించాడు. తర్వాత సుక్మా బీజాపూర్ దంతెవాడ జిల్లా లో పనిచేసి దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు అయ్యాడు. పదవ తరగతి చదివిన ఆయన హిందీలో మంచి ప్రావీణ్యం ఉండటం దళంలోనే ఇంగ్లీష్ సైతం నేర్చుకున్నాడు. సొంతంగా మందుపాతర తయారీ రాకెట్ లాంఛర్స్ వంటి పరికరాలు తయారు చేసేవాడని వినికిడి. పార్టీలో చురుగ్గా వ్యవహరించడంతో అతిపిన్న వయస్సులో కేంద్రకమిటీ సభ్యుడు అయ్యాడు. మావోయిస్టు ఉద్యమంలో మిలటరీ చీఫ్ గా బాధ్యతలు నిర్వహించి ప్రస్తుతం యుద్ధతంత్రంలో ఆరితేరిన ( పిఎల్ జి ఏ) దిశ నిర్దేశం చేస్తున్నాడు.. మొత్తం హిడ్మా నేతృత్వంలో 26 ఎన్ కౌంటర్లు జరగ్గా అన్నటిలోను ఆదిపత్యం చెలాయించారు. సల్వాజుడుం నేత మహేంద్రకర్మ అప్పటి కాంగ్రె స్ కేంద్రమంత్రి సుక్లా వంటి అగ్రనేతలు ప్రయా ణిస్తున్న వాహనాలపై దాడిచేసి హతమర్చిన సంఘటనలో ప్రధాన సూత్రదారి హిడ్మనే అని చెప్పుకొచ్చారు. 2021లో హిడ్మానే టార్గట్ గా సుమారు 2000 మంది బలగాలను చాకచక్యంగా బురిడీ కొట్టించి సిఆర్పీఎఫ్ డిఆర్జీ కోబ్రా కు చెందిన సుమారు డెబ్బై మంది భద్రతా బలగాలకు చెందిన జవాన్ల మృతి ప్రధాన సూత్రదారి. ఈ ఘటన దేశవ్యాప్తంగా హిడ్మా వార్తల్లో నిలిచాడు..గతంలో పోలీసులకు ఓ సవాల్ విసిరాడు. నీను దక్షణ బస్తర్ ప్రాంతంలోనే ఉంటానని అవసరమైతే ఎదుర్కోండి హెచ్చరికలు పంపాడు. నాటి నుండి నేటి వరకు హిడ్మా కదలికలపై భద్రతా బలగాలు ప్రత్యేక నిఘా పెట్టాయి.

**హిడ్మా లక్షంగా విశృత కూబింగ్..**

ధర్మల్ ఇమేజింగ్ ( కెమెరా )సిస్టం నిఘాదండకారణ్యంలోని హిడ్మాకు పట్టున్న ప్రాంతాలపై నిఘా పెట్టారు. పువ్వర్తితోపాటు 125 గ్రామా లపై ప్రధానంగా కన్నేసి నిఘాను కట్టుదిట్టం చేసి భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ ఆపరేషన్ లో బిఎస్ ఎఫ్ సిఆర్పీఎఫ్ డిఆర్జి కోబ్రా ఎస్టీఎఫ్ బలగాలు పాల్గొంటున్నాయి.. డ్రో న్లు శాటిలైట్ సిస్టంతోపాటు ధర్మాల్ ఇమే జింగ్ సిస్టం ( కెమెరా ) సెర్చింగ్ చేపట్టారు. ఈ కెమా రాలు దేశ సరిహద్దుల్లో ఎక్కువగా ఉపయో గిస్తారు. శత్రువుల ఎక్కడ ఉన్నారు ఎంతమంది ఉన్నారు ఎటువైపు వారి కదలికలు ఉన్నాయి అనేది దీని ద్వారా స్పష్టంగా తెలుస్తుంది. ఆదిశగా ఆపరేషన్ చేపట్టి శుత్రువులను మట్టు ఎట్ట వచ్చును. ఇటీవల జరిగిన ఎన్ కౌంటర్లలో ఇదే పద్ధతిని భద్రతా బలగాలు అవలంబిస్తున్నాయి..

**ఆంధ్రా ఒరిస్సా తెలంగాణా బోర్డర్లపై నిఘా**

చత్తీస్‌గఢ్ రోజురోజుకు మావోయిస్టులపై బలగాలు పట్టు సాదించడంతో అక్కడ ఉనికి ప్రశ్నార్థంగా మారడంతో మావోయిస్టు కేంద్ర కమి టీ సభ్యులు అగ్రనేతలు సేఫ్ జోన్ లో తలదా చుకునేందుకు స్థావరాలను మార్చేందుకు సిద్దం అవుతున్నారని ఇంటిలిజెన్సీ వర్గాలు పసి గట్టాయి. ఇటీవల చత్తీస్‌గఢ్ ఒరిస్తా సరి హద్దులో జరిగిన ఎన్ కౌంటర్ లో కేంద్రకమిటీ మృతి చెందిన సంఘటన తెలిసిందే..చత్తీస్ ఘడ్ కు అనుకొని ఉన్న మహరాష్ట్ర ఒరిస్సా తెలంగాణా సిరిహద్దులతోపాటు ఆంద్ర సరిహద్దుల్లో భద్రతను కట్టుదిట్టం చేయ్యాలని కేంద్ర హోంశాఖ అదేశాలు..కాగా బస్తర్ అటవి ప్రాంతంలో చేపట్టిన ఆపరేషన్ హిడ్మా ను భద్రతా బలగాలు సాధిస్తాయా..? భద్రతా బలగాల వ్యూహల నుండి చాకచక్యంగా తప్పించుకొని ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలుస్తాడా..? ఇలా సవాలక్ష ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. దండకారణ్యంలో ఏం జరుగుతుందో అన్న అందోళన సర్వత్రా నెలకొంది..

# భద్రాద్రి రామయ్య కళ్యాణానికి రండి ..!

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 6,7వ తేదీలలో జరగనున్న శ్రీరామనవమి (శ్రీసీతారాముల కళ్యాణం), రామయ్య మహాపట్టాభిషేకం కార్యక్రమానికి రావాలని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి శైలజ రామయ్యార్, భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావులతో కలిసి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి, అర్చక సిబ్బంది ఆహ్వానపత్రం అందజేశారు. శనివారం లాబీలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా వేదపండితులు శ్రీస్వామి వారి శాలువాతో ఉపముఖ్యమంత్రి, మంత్రులను, సత్కరించి వేదాశీర్వచనం అందజేశారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన స్థానాచార్యులు కే.ఈ.స్థలశాయి, ప్రధానార్చకులు అమరవాది విజయరాఘవన్, వేదపండితులు ఎస్పీజీ కృష్ణమాచార్య,లింగాల ప్రసాద్, అర్చకుడు అమరవాది కిషోరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# పడిపోతున్న మిర్చి ధరలు

**(మొదటి పేజీ తరువాయి..)**

మిర్చి ధర కేవలం 13400 మాత్రమే పలికింది. అంటే క్వింటాకు దాదాపు 600 రూపాయలకు పైగా ధర పడిపోయింది. 14 వేల 300 14,400 అలా ధర పలికితేనే రైతులకు గిట్టుబాటు అయ్యే పరిస్థితి లేదని తీవ్ర ఆందోళనలు నిర్వహించిన రైతాంగం ఇప్పుడు 13 400కు పడిపోవడంతో మరింత ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు ఖమ్మం మార్కెట్ కు 60 నుంచి 70 వేల బస్తాలకు తగ్గకుండా మిర్చి వస్తోంది. ఇటీవల వామపక్ష అనుబంధ రైతు సంఘాలు తో పాటుగా అధికార కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల అనుబంధ సంఘాలుగా ఉన్న రైతు సంఘాలు కూడా మిర్చికి కనీస ధర 25000 ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ధర్నాలు నిర్వహించిన విషయం తెలిసిందే. అయితే ఆ రైతు సంఘం నాయకులతో ప్రత్యేకంగా తమ ఛాంబర్ లో సమావేశపరిచిన మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లగర్ల హనుమంతరావు, వైస్ చైర్మన్ తల్లాడ రమేష్ మార్కెట్ కమిటీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ప్రవీణ్ రెడ్డి సాధ్యమైనంత వరకు కనీసం 14 వేలకు తగ్గకుండా మిర్చి ధరలు నిలకడగా ఉండే విధంగా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు మూడు రోజుల క్రితం వరకు 14 వేల కు పైగా మిర్చి ధర నిలకడగా ఉండేలా ప్రయత్నాలు చేశారు. కాగా గత మూడు నాలుగు రోజుల నుండి రోజురోజుకు 14 వేలకు పైగా ఉన్న మిర్చి ధర కొద్దికొద్దిగా తగ్గుతూ శనివారానికి కేవలం 13 ,400 మాత్రమే పలికింది. ఇది జండా పాటగా కొనుగోలు చేసిన మిర్చి ధర మాత్రమే ఇంకా ఆ తర్వాత 12 వేలు 11వేలు అంతకంటే తక్కువగా 9 వేలకు కూడా రైతుల సరుకును వ్యాపారు లు కొనుగోలు చేసే పరిస్థితి వచ్చింది. ఈ ధర స్థిరంగా ఉంటుందని గ్యారెంటీ లేదు ఇంకా ఘోరంగా ధర పడిపోయే అవకాశం ఉందని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..... మిర్చి క్వాలిటీ కొంత తగ్గింది ధరలు పడిపోకుండాప్రయత్నిస్తున్నాం... మిర్చి ధరలు రోజురోజుకీ పడిపోవడం పై ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు ఎల్లగర్ల హనుమంతరావు ఉపాధ్యక్షులు తల్లాడ రమేష్ మాట్లాడుతూ మార్కెట్కు వచ్చే మిర్చి కూడా కొంత క్వాలిటీ తక్కువగా ఉంటుందని దానివల్ల కూడా కనీసం 14 వేల పైన క్వింటా ధర ఉన్న మిర్చి కొంత ధర తగ్గుతోందని తెలిపారు. వారు గురువారం ప్రభాతవార్త వివరణ కోరగా స్పందించారు. మిర్చి ఎగుమతులు పూర్తిగా నిలిచిపోయి ఉన్నాయని మన దేశం నుంచి పెద్ద ఎత్తున మిర్చిని చైనా దేశం కొనుగోలు చేస్తుందని కానీ ప్రస్తుతానికి ఆ దేశం కొనుగోలు చేయకుండా ఆగిపోవడం వల్ల కూడా మిర్చికి సరైన ధర రావడంలేదని అభిప్రాయాలు వ్యక్తం చేశారు. మిర్చి రైతులకు నష్టం జరుగుతున్న మాట వాస్తవమే అయినప్పటికీ మార్కెట్ పరిధిలో వారికి కనీస ధర అందించే విధంగా రైతు సంఘాల సూచనలు తీసుకొని మార్కెట్ కమిటీ పక్షాన తాము శక్తివంచన లేకుండా ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. గత మూడు నాలుగు రోజులకు ముందు క్వింటా మిర్చి 14 వేల రూపాయలు పైగా ధర లభించే విధంగా గట్టిగా ప్రయత్నం చేశామని ధరలు పడిపోకుండా ఉండేందుకు తమ పరిధిలో ఉన్నంతవరకు గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నామని పేర్కొన్నారు.

# పంచాయతీ స్థాయిలో మళ్లీ రెవెన్యూ వ్యవస్థ

**(మొదటి పేజీ తరువాయి..)**

కొత్తగూడెం జిల్లాలో ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 10954 విలేజ్ లెవల్ ఆఫీసర్లను నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో మళ్లీ గ్రామ స్థాయిలో రెవిన్యూ వ్యవస్థకు పురుడుపోసినట్లయింది. తెలంగాణ రాష్టం ఏర్పడక ముందు ప్రతి గ్రామానికి ఒకరి చొప్పున విఆర్‌వోలు ఉండేవారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విఆర్‌వో వ్యవస్థను రద్దు చేసింది. వాళ్లను తిరిగి వివిధ ప్రభుత్వ శాఖల్లో నియమించింది. గ్రామ స్థాయిలో రెవిన్యూ వ్యవస్థ ఎక్కడిక్కడ నిలిచి పోయింది. పహణీలు,1బి పుస్తకాలు అన్నింటిని మండల స్థాయిలో ఎమ్మార్వో పర్యవేక్షణలోనే ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో రెవిన్యూకు సంబంధించిన భూమికి సంబంధించిన వ్యవహారాలు, ఇన్‌కమ్, ఆదాయ, దృవీకరణ పత్రాలు ఇతరత్రా రెవిన్యూ అంశాలను పర్యవేక్షించే నాధులే లేరు. తిరిగి రెవిన్యూ వ్యవస్థకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో గ్రామీణ స్థాయిలో రెవిన్యూ సమస్యలకు కొంత మేరకు పరిష్కారం చూపే అవకాశం ఉంది.

# సీఎస్ ఉత్తర్వులు సింగరేణిలో వర్తించవా.?

## - ఆవేదన వ్యక్తం చేస్తున్న ముస్లీం ఉద్యోగులు

## - కనీసం ఆఖరి పది రోజులకు అవకాశం కల్పించాలని వేడుకోలు

**రుద్రంపూర్, మార్చి 22 - ప్రభాతవార్త:**

పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు అకుంఠిత దీక్షతో, భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలను పాటిస్తున్న నేపథ్యంలో ఉపవాస విరామ సమయంలో చేసే ప్రార్థనలో భాగంగా ఒక గంట ముందుగా ప్రార్థనలో వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలంటూ తెలంగాణ స్టేట్ మైనారిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ ఏడాది జనవరి 21 నాడు ప్రభుత్వాన్ని అభ్యర్థించారు ,అభ్యర్థనను పరిశీలించిన తెలంగాణ ప్రభుత్వం ఫిబ్రవరి 15 2025 సర్క్యులర్ ను జారీ చేసింది ఇందులో ముస్లిం ఉద్యోగులు ఒక గంట ముందుగా వెళ్ళినందుకు అనుమతినిచ్చింది ప్రభుత్వ ఉద్యోగులు, టీచర్లు ,కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్, బోర్డు కార్పొరేషన్, పబ్లిక్ సెక్టార్ లో పనిచేస్తున్న ముస్లిం ఉద్యోగులకు ఈనెల రెండు తేదీ నుండి 31 వరకు ఒక గంట ముందుగా వెళ్లేందుకు అనుమతిస్తూ తెలంగాణ చీఫ్ సెక్రటరీ ఆఫీసర్ శాంతి కుమారి ఉత్తర్వులుజారీ చేశారు, కానీ పబ్లిక్ సెక్టార్ లో ఉన్నటువంటి సింగరేణి సంస్థలు మాత్రం సిఎస్ సర్క్యులర్ కి విలువ ఇవ్వడం లేదని ముస్లిం ఉద్యోగుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, కనీసం 20 రోజులు గడిచిపోయినవి మిగిలిన 10 రోజుల్లో అయినా గంట ముందుగా వెళ్లే అవకాశం కల్పిస్తే తాము ఇఫ్తార్ సమయం మసీదులో గడిపేందుకు అవకాశం ఉంటుందని, ఇప్పటికైనా సింగరేణి అధికారులు తమ ఆవేదనను అర్థం చేసుకొని గంట ముందు అనుమతినిస్తే తాము కూడా ప్రత్యేక ప్రార్థనలు పాల్గొనే అవకాశం ఉంటుందని వారు వేడుకుంటున్నారు, ఇప్పటికే సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ముస్లిం ఉద్యోగులు ఏరియా జిఎం కు రాతపూర్వకంగా కూడా అభ్యర్థన ఇచ్చామని, కొన్ని డిపార్ట్మెంట్లో మినహాయింపు ఇవ్వగా మరికొన్ని డిపార్ట్మెంట్లో మినహాయింపు ఇవ్వకపోగా అది కాలయాపనతోనే ముగిసిపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# కారుణ్య నియామక పత్రాలు అందజేసిన ఏరియా జీఎం

**రుద్రంపూర్, మార్చి 22 - ప్రభాతవార్త:**



సింగరేణి కొత్తగూడెం ఏరియాలో పని చేస్తూ మెడికల్ ఇన్వాలిడేషన్, మరణించిన కార్మికుల అర్హత కలిగిన డిపెండెంట్లకు కారుణ్య నియామకాల కొరకు ధరఖాస్తు చేసుకున్న కార్మికుల పిల్లలకు శనివారం కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలేం రాజు కారుణ్య నియామక పత్రాల అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ... మన సంస్థ సి ఎండి ఆదేశాల మేరకు 2018 సంవత్సరము నుండి కారుణ్య నియామకాలను జరుగుతున్నవి ప్రస్తుతం ఈ నెలలో 17 మందికి కారుణ్య నియామకాల పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. వారికీ శుభాకాంక్షలు తెలిపారు. ఇచ్చిన ఈ అవకాశాన్ని శ్రద్ధగా క్రమశిక్షణతో నాగాలు లేకుండా పని చేసి సంస్థ అభివృద్ధికి పాటుపడాలని రానున్న కాలంలో వారి విద్యార్హత కు తగిన స్థాయిలో ఉద్యోగాలను పొందాలని ఆకాంక్షించారు. కారుణ్య నియామక ప్రక్రియ ప్రారంభం అయిన అప్పటి నుండి ఈరోజు వరకు కొత్తగూడెం ఏరియాలో 638 మందికి కారుణ్య నియామక పత్రాలు అందచేశామని వారు కంపనిలో బదిలీ వర్కర్ లాగ నియమకాము అయ్యి కంపనీ నిర్వహించిన అంతర్గత పరీక్షలలో అర్హత సాధించిన వారు ప్రమోషన్ పొంది వివిధ పోస్టులలో పని చేస్తున్నారని అన్నారు. మరీ ముఖ్యంగా డిపెండెంట్ ఉద్యోగమును పొందిన వారసులు వారి తల్లిదండ్రులకు కృతజ్ఞులై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎంతో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వి.మల్లికార్జునరావు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఎస్ఓటు జిఎం జి.వి కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవ రావు, ఎజిఎం(సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, ఏరియా రక్షణ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, డిజిఎం (ఐఈడి) ఎన్.యోహాన్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఎం. మురళి, యూనియన్ ప్రతినిధులు, ఇతర సిబ్బంది మరియు ఉద్యోగ నియామక పత్రాలు అందుకొనుట కొరకు వచ్చిన అభ్యర్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇల్లందు మహబూబాబాద్ రహదారిలో విషాదం

**ఇల్లందు అర్బన్, మార్చి 22, ప్రభాతవార్త:**






భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందు మహబూబాబాద్ రహదారిలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం చెందారు. ఈ ఘటన శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, ఇల్లందు, మండలం చల్ల సముద్రం పంచాయతీ , కట్టుగూడెంకు చెందిన కిషన్ (50) అనే వ్యక్తి తన భార్యతో కలిసి ద్విచక్ర వాహనంపై ఇల్లందుకు వెళ్తుండగా, మార్గమధ్యంలో కోటిలింగాల రోడ్డు పక్కన ఆగారు. అదే సమయంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన ట్రాలీ వాహనం వారి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ట్రాలీ వేగంగా అదుపుతప్పి ఢీకొట్టడంతో కిషన్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో కిషన్ భార్యకు గాయాలు కావడంతో స్థానికులు వెంటనే స్పందించి ఆమెను ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆమెకు చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో స్థానికంగా విషాదం అలమింది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. ప్రమాదానికి కారణమైన ట్రాలీ వాహనాన్ని స్వాధీనం చేసుకుని డ్రైవర్‌పై కేసు నమోదు చేశారు. ప్రమాద సమాచారం అందుకున్న కిషన్ కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు. పోలీసులు ప్రమాదానికి గల కారణాలను విచారిస్తున్నారు. ప్రస్తుతం ఈ ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు కొనసాగుతోంది.

# ప్రాణాలతో బయటపడ్డ ఆంబోతు

**చంద్రుగొండ ప్రభాతవార్త :**





చంద్రుగొండ మండలం గానుగాపాడు పంచాయతీ అన్నారం. తండాలో శుక్రవారం రాత్రి వేళలో అదే గ్రామానికి చెందిన ఆంబోతు గ్రామంలో ఓ ఇంటిలో లో ఉన్న ఇంకుడు గుంటలో పడి రాత్రంతా నరకయాతన అనుభవించిన ఆంబోతు ను శనివారం గ్రామంలోని కొందరు రైతులు రాంబోతు కాపాడే అందుకు వెంటనే జెసిపి సహాయంతో ఇంకుడు గుంటకు సమాంతరంగా మరో ప్రక్క గుంట తవ్వి ఆంబోతును ప్రాణాలతో బయటికి తీయడంతో గ్రామస్తులం తలఅంత ఊపిరి పీల్చుకున్నారు జరగడానికి ఘోరము ఏమైనా జరిగితే. ..... అది.... మరి కొద్ది రోజుల్లో శ్రీరామనవమి ముందు కావటం గ్రామస్తులు ఊరికే అరిష్టమని జరగకుండా ఆ సీతారాముల స్వామివారే ఆంబోతు ప్రాణాలని కాపాడారు అని పలువురు తెలిపారు ఈ సందర్భంగా ప్రజలు ఇక్కడ గుంటలపై అమర్చే ప్లేట్లు ను సొంతగా దృఢంగా పోసు వేసుకోవాలని సూచించిన నారు ప్రాణాలతో బయటపడ్డ ఆంబోతుచంద్రుగొండ ప్రభాతవార్త చంద్రుగొండ మండలం గానుగాపాడు పంచాయతీ అన్నారం. తండాలో శుక్రవారం రాత్రి వేళలో అదే గ్రామానికి చెందిన ఆంబోతు గ్రామంలో ఓ ఇంటిలో లో ఉన్న ఇంకుడు గుంటలో పడి రాత్రంతా నరకయాతన అనుభవించిన ఆంబోతు ను శనివారం గ్రామంలోని కొందరు రైతులు రాంబోతు కాపాడే అందుకు వెంటనే జెసిపి సహాయంతో ఇంకుడు గుంటకు సమాంతరంగా మరో ప్రక్క గుంట తవ్వి ఆంబోతును ప్రాణాలతో బయటికి తీయడంతో గ్రామస్తులం తలఅంత ఊపిరి పీల్చుకున్నారు జరగడానికి ఘోరము ఏమైనా జరిగితే. ..... అది.... మరి కొద్ది రోజుల్లో శ్రీరామనవమి ముందు కావటం గ్రామస్తులు ఊరికే అరిష్టమని జరగకుండా ఆ సీతారాముల స్వామివారే ఆంబోతు ప్రాణాలని కాపాడారు అని పలువురు తెలిపారు ఈ సందర్భంగా ప్రజలు ఇక్కడ గుంటలపై అమర్చే ప్లేట్లు ను సొంతగా దృఢంగా పోసు వేసుకోవాలని సూచించారు.

# నేరాలు-దారుణాలు

# రైలు నుండి జారిపడి వ్యక్తి మృతి

**మధిర మార్చి 22 ప్రభాతవార్త :**



మధిర రైల్వే పోలీస్ పరిధిలోని మధిర తొండల గోపవరం రైల్వే స్టేషన్ మధ్య శనివారం గుర్తు తెలియని వ్యక్తి రైలు నుండి జారిపడి మృతి చెందినట్లు జి ఆర్ పి హెచ్ సి వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ప్రమాద సంఘటన సమాచారం తెలుసుకొని సంఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించినట్లు, మృతుడు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రము నకు చెందిన ఇంద్రజిత్ (41) అతని వద్ద లభించిన ఆధారాల మేరకు గుర్తించడం జరిగిందని ఆయన తెలిపారు. ఇతను గుర్తించని రైలు లో ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెంది ఉంటాడని సంఘటన స్థలాన్ని బట్టి గుర్తించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు, మధిర ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతదేహాన్ని మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రపరిచినట్లు హెచ్ సి వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.

# ఐదుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్

**మధిర మార్చి 22 ప్రభాతవార్త :**

మధిర మున్సిపాలిటీ పరిధిలోని ముస్లిం కాలనీలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు టౌన్ ఎస్ హెచ్ ఓ ట్రైనీ ఐపీఎస్ రిత్విక్ సాయి తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న ఆయనతోపాటు సిబ్బంది పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ. 4140 లు, సెల్ ఫోన్ లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ తరలించినట్లు, వారిపై కేసు నమోదు చేసిన్నట్లు ఎస్హెచ్ఓ తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువ రైతు చికిత్స పొందుతూ మృతి

**కామేపల్లి, మార్చి 22 ప్రభాతవార్త :**



రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువ గిరిజన రైతు చికిత్స పొందు తూ మృతి చెందిన సంఘటన కామేపల్లి మండలంలో చోటుచేసుకుంది.అందుకు సంబంధించిన వివరములు ఎస్సై బి.సాయికుమార్ కథనం మేరకు ఇలా ఉన్నాయి. కామేపల్లి మండలం హరిశ్చంద్రాపురం గ్రామానికి చెందిన జర్పల రమేష్ (34) మిర్చి బస్తాలను ఖమ్మం వ్యవసాయ మార్కెట్ లో అమ్ముకొని మోటార్ సైకిల్ పై తిరిగి ఇంటికి వస్తుండగా మర్రిగూడెం స్టేజి వద్ద ఎదురుగా వస్తున్న అప్పి ఆటో ట్రాలీ అతి వేగంగా వచ్చి ఢీకొంది.దీంతో రమేష్ కు తలకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన అతనిని 108 లో ఖమ్మం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడని ఎస్సై బి. సాయికుమార్ శనివారం తెలిపారు.మృతుని భార్య జర్పల లక్ష్మీ ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

# విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## - భద్రాచలం జడ్జి వి. శివ నాయక్

*బూర్గంపహాడ్ ,మార్చి 23 , ప్రభాతవార్త:*

విద్యార్థులతోపాటు పలువురు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని భద్రాచలం ప్రధమ శ్రేణి న్యాయమూర్తి, మండల లీగల్ అథారిటీ చైర్మన్ వి. శివ నాయక్ అన్నారు. శనివారం మండల పరిధిలోని అంజనాపురం లోని స్థానిక మండల పరిషత్ హై స్కూల్ నందు మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ



వారి ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు, మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ చట్టాల కోసం గ్రామస్తులకు, విద్యార్థులకి అవగాహన కల్పిస్తూ, విద్యార్థి దశనుండే చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ప్రతీ ఒక్కరు చట్టాలు తెలుసుకొని భాద్యత కలిగిన పౌరులు గా ఉండాలని తెలిపారు. బాధ్యత గల పౌరులుగా మెలుసుకొని పెద్దలపట్ల గౌరవంగా ఉండి ప్రతి సమస్యకు పరిష్కార మార్గం చూపుతూ ఎలాంటి గొడవలకు దిగకుండా సహనం, ఓపికతో ఉండి



సమస్యలకు చెక్ పెట్టే విధంగా నడుచుకోవాలని అన్నారు. ఉచిత న్యాయ సహాయం అందించడమే లీగల్ సర్వీసెస్ ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. అనంతరం జరిగిన మెడికల్ క్యాంపు లో మోరంపల్లి బంజరు ప్రభుత్వ వైద్యులు, నర్సింగ్ సిబ్బంది పాల్గొని, రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేసారు.పాఠశాల విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్స్, పంపిణీ చేసారు.ఈ కార్యక్రమం లో భద్రాచలం బార్ అసోసియన్ న్యాయవాదులు ముత్యాల కిషోర్, పామరాజు తిరుమలరావు, భజన సతీష్, భాషం శారద, సంధ్య, సాధనపల్లి సతీష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. కిషన్ నాయక్, అధ్యాపక బృందం, బూర్గంపహాడ్ సబ్ ఇన్స్పెక్టర్ రాజేష్, అడిషనల్ డిఎంహెచ్ ఓ డాక్టర్ చైతన్య, మండల్ లీగల్ సర్వీసెస్ సిబ్బంది ఉబ్బల రమేష్, పోలీస్ సిబ్బంది, అంజనాపురం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్వశక్తితో కుటీర పరిశ్రమ నెలకొల్పుకొని పలువురికి ఉపాధి కల్పించడం సంతోషకరం

## -ఐటిడిఏ పీవో బీ.రాహుల్

*భద్రాచలం, ప్రభాతవార్త :*



ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకొని స్వస్శక్తితో కుటీర పరిశ్రమ నెలకొల్పుకొని వారి కుటుంబాన్ని పోషించుకోవడమే కాక పదిమందికి ఉపాధి కల్పించడం సంతోషకరమని, అలాగే మార్కెట్ పరంగా వెసులుబాటు కల్పించుకొని ఆర్థికంగా లాభాల బాటలో నడవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలోని శ్రీ జయ దుర్గ సహిత పంచముఖ విశ్వేశ్వర స్వామి దేవాలయం ఎదురుగా నెలకొల్పిన శ్రీ దుర్గా భవాని సెంట్రింగ్ యూనిట్‌ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులైన గిరిజన యువతి, యువకులు 15 లక్షల సబ్సిడీతో 25 లక్షల ఖర్చుతో నిర్మాణం చేపట్టిన శ్రీ దుర్గా భవాని సెంట్రింగ్ బ్రిక్స్ యూనిట్ను గిరిజన యువతి యువకులు అందరూ కలిసికట్టుగా ఉండి చిన్న తరహా పరిశ్రమ నెలకొల్పుకొని జీవనోపాధి పెంపొందించుకోవడం చాలా అభినందించదగ్గ విషయమని అన్నారు. యూనిట్ కాస్ట్ మరియు ఇటుకల తయారీ మరియు మార్కెటింగ్ సౌకర్యం గురించి యూనిట్ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొంది జీవనాధారం పెంపొందించుకోవడానికి 25 లక్షల కాస్ట్ తో శ్రీ దుర్గా భవాని సెంట్రింగ్ యూనిట్ నెలకొల్పుకొని, తయారుచేసిన సిమెంట్ ఇటుకలను మార్కెటింగ్ సౌకర్యం కల్పించుకొని అమ్మకాలు జరుపుకొని లబ్ధి పొందాలని అన్నారు. యూనిట్ ఏర్పాటుకు 25 లక్షలు యూనిట్ కాస్ట్ కాగా 15 లక్షలు సబ్సిడీ మరియు 2,50,000 బెనిఫిషర్ కంట్రిబ్యూషన్, బ్యాంకు రుణము 7,50,000 అందించడంతో యూనిట్ ఏర్పాటు చేసుకున్నామని యువతీ యువకులు తెలిపారు . నిరుద్యోగులైన గిరిజన యువతి యువకులు చిన్న తరహా పరిశ్రమలు స్థాపించుకొని ఆర్థికంగా ఎదగాలని, ఇక్కడ తయారు చేస్తున్న ఇటుకలు మార్కెటింగ్ సౌకర్యం కల్పించుకోవడానికి కాంట్రాక్టర్స్ తాపీ మేస్త్రీలతో సత్సంబంధాలు పెట్టుకొని సకాలంలో వారికి ఇటుకలు సరఫరా చేయాలని, దీనికి కావలసిన ముడి సామాన్లు సరసమైన ధరలకు కొనుగోలు చేసి మన్నికైన ఇటుకలు తయారు చేయాలని అన్నారు. అలాగే బ్యాంకు ద్వారా తీసుకున్న రుణము ప్రతినెల సకాలంలో చెల్లిస్తే మరల యూనిట్ నడవడానికి అవసరానికి బ్యాంకు అధికారులు రుణాలు అందించడానికి మక్కువ చూపుతారని అన్నారు. అనంతరం సిమెంట్ ఇటుకలు తయారు చేసే మిషన్ మరియు సామాగ్రి పరిశీలించి, ఇటుకలు రవాణా చేసే వాహనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏ టి డి ఓ అశోక్ కుమార్,జేడీఎం హరికృష్ణ, యూనిట్ సభ్యులు రాజు, వెంకటమ్మ, మహేశ్వరి, వెంకటమ్మ, నాగరాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పర్ణశాలలో వేలంపాటలు ఖరారు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల క్షేత్రంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన బోటు షికారు, వాహన పార్కింగ్, మరుగుదొడ్ల నిర్వహణకు వేలంపాటలను ఖరారు చేశారు. శనివారం పర్ణశాల గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామపంచాయతీ ప్రత్యేకాధికారి, ఎంపీడీవో బీ.రామకృష్ణ అధ్యక్షతన 2025 -2026 సంవత్సరానికి సంబంధించిన గోదావరి నదిలో బోటింగ్, వాహన పార్కింగ్, మరుగుదొడ్ల నిర్వహణకు బహిరంగ వేలంపాటలు నిర్వహించారు. గోదావరి నదిలో బోటింగ్ వేలంపాటను తెల్లం భీమరాజు రూ.44,40,000లకు హెచ్చుపాటదారుడిగా దక్కించుకున్నాడు. ప్రతి సంవత్సరం కంటే రూ.2లక్షలు అదనంగా బోటు షికారు వేలంపాటకు గ్రామపంచాయతీకు అదనంగా ఆదాయం చేకూరింది. అలాగే వాహన పార్కింగ్‌నకు నిర్వహించిన వేలంపాటల్లో వెంకటరమణ రూ.61,00,000 హెచ్చుపాటదారులుగా నిలిచి వాహన పార్కింగ్ వేలంపాటను దక్కించుకోగా గత సంవత్సరం కంటే రూ.21లక్షలు వాహన పార్కింగ్‌కు వేలంపాట ద్వారా గ్రామపంచాయతీకు అదనంగా ఆదాయం చేకూరింది. మరుగుదొడ్ల నిర్వహణకు నిర్వహించిన వేలంపాటలో పొడియం జానకిరామ్ రూ.85వేలకు హెచ్చుపాటదారుడిగా నిలిచి మరుగుదొడ్ల నిర్వహణ వేలంపాటను దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఎస్.శ్రీనివాసరావు, పలువురు పర్ణశాల గ్రామస్తులు, పాటదారులు తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన గిరిజన విద్యార్థి మృతికి ప్రభుత్వమే భాధ్యత వహించాలి -బీఆర్ఎస్

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

గిరిజన సంక్షేమ హాస్టల్ విద్యార్థి సోయం సుకుమార్ (11) నారాయణరావు పేట ఆశ్రమ పాఠశాలలో 6వ తరగతి చదువుతూ తీవ్ర జ్వరంతో మృతి చెందగా పెద్దబండిరేవు గ్రామంలో విద్యార్థి మృత దేహాన్ని బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించి,నివాళులర్పించి,కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కణితి రాముడు,కో.కన్వీనర్ ఎం.డీ.జానీ పాషాలు మాట్లాడుతూ .. గత 10 రోజులుగా విద్యార్థి సాయం.సుకుమార్ తీవ్ర జ్వరం బాధపడుతున్న హాస్టల్ సిబ్బంది నిర్లక్ష్యం మూలంగా సరైన వైద్యం అందక పోవడంతో తల్లితండ్రులకు తెలిసి వైద్యం కోసం భద్రాచలం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి వైద్యం అందించిన మృతి చెందాడని,తీవ్ర జ్వరం,రక్త హీనతల వల్లే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.ఆశ్రమ పాఠశాలలలో సరైన పర్యవేక్షణ,వైద్య సౌకర్యాలు లేవని, సరైన పోషక ఆహారం అందించడం లేదని,అందు వల్ల మరణించిన విద్యార్థికి రక్త హీనత ఏర్పడిందని, పేద గిరిజన విద్యార్థుల సంక్షేమం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వల్ల సోయం.సుకుమార్ మరణించాడని,తక్షణమే ఐటీడీఏ పీవో సమగ్ర విచారణ చేసి భద్యులపై చర్యలు తీసుకుని,పెద గిరిజన విద్యార్థి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు తునికి కామేష్. పార్టీ సోషల్‌మీడియా మాజీ అధ్యక్షులు దామెర్ల శ్రీనివాసరావు, పార్టీ యూత్ నాయకులు వాగే కృష్ణ, మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు సోయం నర్సింహారావు, పార్టీ బి.సి. సంగం నాయకులు తంత్రంపల్లి వెంకటేశ్వర్లు, పార్టీ ఎస్టీ సెల్ నాయకులు సోయం కృష్ణబాబు,బొడా లింగయ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.




# శ్రీఆత్మారామచంద్రస్వామి వారి భూములు కౌలువేలంపాటలు ఖరారు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీఆత్మారామచంద్రస్వామివారి దేవాలయానికి చెందిన నడికుడి, చిన్ననల్లబెల్లి గ్రామాల్లో భూములకు వేలంపాటలు ఖరారు చేశారు. నడికుడి గ్రామంలో శనివారం జరిగిన భూముల కౌలు వేలంపాటల్లో నడికుడి గ్రామంలో ఉన్న 35 ఎకరాల స్వామి వారి భూమికి జగిడి అర్జున్ రూ.2,87వేలకు అధిక పాటదారుడిగా నిలబడి కౌలు నిర్వహణకు దక్కించుకున్నాడు. అలాగే చిన్ననల్లబెల్లి గ్రామంలో 1.60 ఎకరాలకు మర్మం ప్రసాద్ రూ.6వేలకు హెచ్చుపాటదారుడిగా నిలిచి కౌలు భూమి నిర్వహణకు దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు ఈవో సుదర్శన్, ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, కృష్ణమోహన్, పలువురు నడికుడి, నల్లబెల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమాలు పోరాటాల్లోకి రావాలి -ఎస్ఎఫ్ఐ

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*

భారత స్వాతంత్ర సమరయోధుల్లోనూ విప్లవ సోషలిస్టులోనూ అగ్రశ్రేణికి చెందిన వారిలో భగత్ సింగ్ ఒకరు,భారత స్వతంత్ర సంగ్రామంలో వందలాదిగా ఉద్భవించిన సాయుధ విప్లవ వీరులలో భగత్ సింగ్,రాజగురు, సుఖదేవ్ లు ప్రత్యేకతను సొంతం చేసుకున్నారని, భారతదేశం ఎదుర్కొంటున్న సమస్య లను మార్క్సిజాన్ని జోడించి విశ్లేషించిన మహ మేధావులను దేశం కోల్పోయిందని మాజీ డివైఎఫ్ఐ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బండారు శరత్ బాబు, ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు,సంద్ర భూపేందర్ అన్నారు. భద్రాచలం పట్టణంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు లో బాగంగా భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల రవీందర్ అధ్యక్షతన సెమినార్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ డివైఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు , బండారు శరత్ బాబు గారు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు,సంద్ర భూపేందర్ హాజరై తొలుత భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు ఉద్దేశించి బండారు శరత్ బాబు మాట్లాడుతూ... విద్యార్థులకు విద్యా, ఉపాధి అవకాశాలు కల్పించవలసిన ప్రభుత్వాలు వాటి బాధ్యతనుండి తప్పుకొని మోసం చేస్తున్నాయని అన్నారు. 2014లో మోడీ అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న హామీ గాలిలో కలిసిపోయిందని కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలు తీసేస్తున్నారనివారు అన్నారు. విద్యార్థి సమస్యల కోసం ఎస్ఎఫ్ఐ అనేక సమరశీల పోరాటాలు నిర్వహించిందని, భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు మరింత పోరాటాలు చేయాలని భగత్ సింగ్ , రాజ్ గురు, సుఖదేవు లాంటి విప్లవ వీరుల త్యాగాలను గుర్తుపెట్టుకొని ముందుకు సాగాలని వారు కోరారు.బిజెపి అనుసరించే విధానాలపై నేటి విద్యార్థి లోకం యువకులు భగత్ సింగ్ రాజగురు,సుఖదేవుల స్ఫూర్తితో ప్రశ్నించి వ్యవస్థ మార్పు కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. భగత్ సింగ్ వర్ధంతికి విద్యార్థిని విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రాము , ప్రేమ్, సందీప్ మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమికి 12వేల మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయనున్న రోటరీ

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

ఈసారి జరిగే శ్రీరామనవమి మహోత్సవానికి హాజరయ్యే భక్తుల కోసం రోటరీ క్లబ్ తరఫున మజ్జిగ ప్యాకెట్లు అందజేస్తున్నట్లు భద్రాచలం రోటరీ క్లబ్ నిర్వాహకులు తెలియజేశారు. భద్రాచలంలో శనివారం ఆర్డీవో అధ్యక్షతన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో రోటరీ క్లబ్ పూర్వ అధ్యక్షులు ప్రభాకర గుప్త, కమింగ్ ప్రెసిడెంట్ షేక్ అజీమ్, ప్రస్తుత క్లబ్ కోశాధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొని శ్రీరామనవమికి వచ్చే భక్తుల సౌకర్యార్థం తమ రోటరీ సంస్థ తరఫున 12000 చల్లని మజ్జిగ ప్యాకెట్లు అందజేసి తామే వంతు సేవ చేస్తామని ఆర్డిఓకు తెలిపారు. రోటరీ క్లబ్ తరఫున గత 15 సంవత్సరాల నుండి శ్రీరామనవమికి మజ్జిగ ప్యాకెట్లు మరియు ముక్కోటికి మిర్యాల పాలు పంపిణీ చేస్తున్నామని ఆర్డిఓ దామోదర్‌రావుకు తెలియజేశారు.

# నీటిని నిల్వ చేయడం సామాజిక బాధ్యత

- రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల

- జగన్నాధపురంలో అవగాహనా సదస్సులో కలెక్టర్ జితేష్ జి పాటిల్

**పాల్వంచ టౌన్, మార్చి 22 – ప్రభాతవార్త:**

నీటిని నిల్వ చేయడం సామాజిక బాధ్యత అని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. జగన్నాధపురంలో అవగాహనా సదస్సులో కలెక్టర్ జితేష్ వీ పాటిల్‌తో కలిసి పాల్గొన్న కొత్వాల నీటిని పొదుపుగా వాడుకుంటూ, నిల్వ చేయడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.ప్రపంచ నీటి దినోత్సవం శనివారం పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురం రైతు వేదికలో భూగర్భ జలాల వినియోగం, నిర్వాహణ, పెంపుదలపై వివిధ శాఖల అధికారులతో కలిసి అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ జు పాటిల్ ముఖ్య అతిధిగా పాల్గొనగా, కొత్వాల మరో అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రైతు వేదిక ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఆదర్శ రైతులను శాలువా, బొకేలతో సన్మానించారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు. కొత్వాలను నిర్వాహకులు సన్మానించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ నీరు జీవకోటికి ఆధారమని అన్నారు. ఇంటి



ప్రాంగణంలో, ఉద్యానవనాలలో, రోడ్ ప్రక్కన రీఛార్జి గుంతలు, సేద్యపు గుంతలు, కందకాలు నిర్మించాలన్నారు. ఎండిపోయిన బావులు, బోరుబావులలో వర్షపు నీటిని మళ్లించాలని కొత్వాల అన్నారు. అవగాహన సదస్సులో అధికారులు సూచించిన విధంగా నీటిని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో, అదనపు కలెక్టర్ విద్యా చందన, గ్రౌండ్ వాటర్ డీడీ రమేష్, జిల్లా వ్యవసాయ శాఖా అధికారి బాబురావు, డీపీవో చంద్రమోళి, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ తిరుమలేశు, తహసీల్దార్ వివేక్, పాల్వంచ ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, ములకలపల్లి ఎంపీడీవో రేవతి, వ్యవసాయ శాఖ ఏడీఏ నర్సింహారావు, ఇరిగేయేషన్ డీఈ రాణి, ఐటీసీ చీఫ్ మేనేజర్ చంగల్ రావు, సీడీపీవో లక్ష్మీప్రసన్న, ఎంపీడీవో నారాయణ, ఏఈ శంభో శంకర్, ఏపీవో పోరండ్ల రంగా, ఏపీఎం రాంబాబు, ఏడీ ఎన్‌జీవో హరి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి సాయి రామ్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, సొసైటీ డైరెక్టర్లు చొగాని పాపారావు, బండ్ల రమణ, తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు సంక్షేమానికి పెద్దపీట

- రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

**పాల్వంచ టౌన్, మార్చి 22 – ప్రభాతవార్త:**



కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అనీ, రాష్ట్రంలోని రైతుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నదని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, దీదిలీఙ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.ఇటీవల తెలంగాణా ప్రభుత్వం అసెంబ్లీలో 3,05,000 రూపాయల వ్యయంతో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రైతాంగానికి పెద్దపీట వేయడాన్ని హర్షిస్తూ శనివారం పాల్వంచ మండలం జగన్నాధపురంలో రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు సంబురాలు నిర్వహించారు. ఈ బడ్జెట్ లో వ్యవసాయానికి 24,439 కోట్లు, నీటిపారుదలకు 23,373 కోట్లు, రైతుభరోసాకు 18,000 కోట్లు కేటాయించడం పట్ల పాల్వంచ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్వాల నాయకత్వంలో రైతులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిల ప్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... రైతుల శ్రేయస్సుకై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి వున్నదని, రెండు లక్షల ఒకే దఫా రుణమాఫీ, రైతులు పండించిన సన్న బియ్యానికి 500 రూపాయల బోనస్, ఎకరానికి 12 వేల రైతు భరోసా, రైతు భీమా వంటి పథకాలు చేపట్టిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న రైతు సంక్షేమ పథకాలకు రాష్ట్ర రైతాంగం హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని కొత్వాల తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మాలోత్ నందా నాయక్, ఆర్‌టీపీ మెంబెర్ బాదార్ల జోషి కుమార్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కోండం పుల్లయ్య, బండపల్లి వెంకటనారాయణ, బానోత్ బాలాజీ, కాపర్తి వెంకటాచారి, దారా చిరంజీవి, వుండేటి శాంతివర్ధన్, డిష్ నాగేశ్వరరావు, జాటోత్ లక్ష్మణ్, చిన్న రాములు, ధర్మపురి ప్రసాద్, బానోత్ కుమార్, ప్రసాద్, మాలు భరత్, వీరభద్రం, తోట రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# జమిలి ఎన్నికలు ఈ దేశానికి చారిత్రాత్మక అవసరం

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

**పాల్వంచ టౌన్, మార్చి 22 – ప్రభాతవార్త:**

భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ ఆధ్వర్యంలో వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిజెపి దృష్టికోణం కార్యశాల నిర్వహించింది. ఈరోజు పాల్వంచ వజ్రా హోటల్ లో నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిధిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా దేశంలో ఏక కాలంలో ఎన్నికలు జరగడం వలన లక్షల కోట్లాది రూపాయలు ప్రజా ధనం అదా అవుతుందని అన్నారు. మొదటి దశలో అసెంబ్లీ, లోక్సభ ఎన్నికలు నిర్వహించటం, రెండవ దశలో 100 రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నిక నిర్వహించడం తద్వారా ఖర్చు పొదుపు, పరిపాలన సామర్థం ఆర్థిక ప్రగతికి తోడ్పాటు అందిస్తుందని అన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక భారత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ అధ్యక్షులు కెవి రంగాకిరణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి




చింతలచెర్వు శ్రీనివాసరావు, స్టేట్ కౌన్సిల్ మెంబెర్స్ కుంజా ధర్మ, బాలునాయక్, పైడిపాటి రవీందర్, కన్వీనర్ గొడుగు శ్రీధర్, చందు, పట్టణ అధ్యక్షులు రాపాక రమేష్, జల్లారపు శ్రీనివాస్ పసుమర్తి సతీష్, పున్నం బిక్షపతి, మండల అధ్యక్షులు, కన్వీనర్లు, కో కన్వీనర్లు, జిల్లా, రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం: బిఆర్ఎస్

- 420 హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

- ప్రభుత్వాన్ని నిలదీస్తున్నందుకు అక్రమ అరెస్టులు చేస్తారా

**చంద్రుగొండ ప్రభాతవార్త :**



ప్రభుత్వ హామీలను అమలు చేయాలని ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకులను అక్రమ అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని బిఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాలు దృశ్య శనివారం బిఆర్ఎస్ మండల నాయకులను చంద్రుగొండ ఏఎస్ఐ పాపారావు ముందస్తు అరెస్ట్ లు చేసారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మాట్లాడుతూ.... ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అమలు కాని 420 హామీలు ఇచ్చిందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు తర్వాత హామీలు అమలు చేయడం చేతకాక చేతులెత్తేసిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రతిపక్ష నాయకులు ప్రశ్నిస్తుంటే వారి గొంతును నొక్కే ప్రయత్నం చేస్తున్నారని అందులో భాగంగానే పోలీసులను అడ్డుపెట్టుకొని అక్రమ అరెస్టు చేస్తున్నారన్నారు. ఇలాంటి అక్రమ అరెస్టులు ఎన్ని చేసినా ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటామన్నారు. ఇచ్చిన ప్రతి హామీ అమలయ్యే వరకు ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. అరెస్ట్ అయిన వారిలో మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు (బాబు), గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, జిల్లా నాయకులు జిల్లా నాయకులు గుంపెన సొసైటీ మాజీ చైర్మన్ మేడా మోహన్ రావు, తదితరులు ఉన్నారు.

# మతసామరస్యానికి ప్రతీకలు ఇఫ్తార్ విందులు

- బీఆర్ఎస్ జిల్లా నాయకులు సంకుబాపన అనుదీప్

**రుద్రంపూర్, మార్చి 22 – ప్రభాతవార్త:**



ప్రేమ, కరుణ, శాంతి, సహనం, దాతృత్వం, క్రమశిక్షణ, సమానత్వం, సోదరభావం, ధార్మిక చింతనల ప్రతిరూపం పవిత్ర రంజాన్ ..నియమ నిష్టలతో ఉపవాసాలు పాటిస్తూ విశ్వమానవ కళ్యాణం కోసం విశ్వప్రభువును ప్రార్థించేముస్లిం సోదరుల పవిత్ర మాసం రంజాన్ పవిత్ర ఉపవాస వ్రతం అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సంకుబాపున అనుదీప్ అన్నారు శనివారం చుంచుపల్లి మండలం పెనుగడప మదీనా మజీద్ లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ ను ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పురస్కరించుకొని అనుదీప్ మాట్లాడుతూ....మానవాళిని సకల చెడులకు దూరంగా ఉంటూ మంచి పనులు చేస్తూ ఉత్తను నైతిక విలువలుకలిగి మంచి మనిషిగా మలచి మానవతా విలువలు కలిగిన సత్ సమాజ నిర్మాణం కోసమే ఈ రంజాన్‌ఉపవాసాలు, సమాజం లోని బీదసాదల పట్ల సానుభూతి వహించడం. ఆగర్భ శ్రీమంతులు సైతం ఈ ఉపవాసాలు పాటించడం ద్వారా ఆకలి అంటే ఏమిటో అనుభవ పూర్వకంగా తెలుసుకుని సమాజం లోని బీదసాదల పట్ల సానుభూతి వహించడం, వారిని ఆదుకోవడం, దైవం తనకు ఇచ్చిన దాంట్లో వారి హక్కులను చెల్లించే గుణాన్ని అలవర్చుకునేలా చేయడం దీని ఉద్దేశం అని అన్నాడు ఈ సందర్భంగా మజీద్ కమిటీ వారు సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు హైమద్ కట్ల వీరభద్రం కలకోటి ఐలయ్య , మన్నె రమేష్, ముజ్జు, మత పెద్దలు ఖలీల్ మియా, షబ్బీర్, గోరే బాబూ, నసీరుద్దీన్, యాకుబ్ , అస్గర్ ,హాలీం మియా , సుభాని ,యాకూబ్ ,ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు .

# జాతీయ సికిల్ సెల్ ఎనీమియా ఎలిమినేషన్ ప్రోగ్రాం

**పాల్వంచ టౌన్, మార్చి 22 – ప్రభాతవార్త:**

జాతీయ సికిల్ సెల్ ఎనీమియా ఎలిమినేషన్ ప్రోగ్రాంలో భాగంగా శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మీటింగ్ హాల్ పాల్వంచలో జిల్లాస్థాయి శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. డాక్టర్ గణేష్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పీడియాట్రిక్ నీమ్స్ హాస్పిటల్ హైదరాబాద్, రమేష్ స్టేట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్, డాక్టర్ మధు వరుణ్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్సీడీ వారు శిక్షణను ఇవ్వనైనది ఈ కార్యక్రమంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారులు, చిన్నపిల్లల వైద్య నిపుణులు, డిప్యూటీ డీఎంహెచ్‌వో సుకృత, డాక్టర్ చైతన్య, డాక్టర్ మధువరన్, ఎన్‌సీడీ పీవో, జనరల్ ఫిజీషియన్లు డిప్యూటీ వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆరు గ్యారెంటీ పథకాల అమల కోసం క్షేత్రస్థాయిలో ప్రజా పోరాటాలు

## - మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో వెంటనే ప్రారంభించాలి: మడిపల్లి

**బోనకల్, ప్రభాతవార్త :**

ఆరు గ్యారెంటీ పథకాల అమల కోసం సిపిఎం క్షేత్రస్థాయిలో పోరాటాలకు రూపకల్పన చేస్తున్నట్లు సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాల్ రావు, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సిపిఎం పూర్వ జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల భవనంలో సిపిఎం మండల కమిటీ సమావేశం కారంగుల చంద్రయ్య అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశంలో గోపాలరావు, వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అధికారం కోసం ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అమలకు సాధ్యం కానీ అనేక హామీలను ఇచ్చిందని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. బోనకల్ మండలంలో 15,500 ఎకరాలలో అన్నదాతల యాసంగిలో మొక్కజొన్న పంటను సాగు చేశారని తెలిపారు. వారబందీ విధానం వలన మండలంలో చివరి ఆయకట్టుకు సాగరనీరు అందక రైతులు పంటలు ఎండిపోయాయి అన్నారు. దళారులు గ్రామాలలోకి ప్రవేశించక ముందే ప్రభుత్వమే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. పాలకుల అనుసరిస్తున్న విధానాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని విమర్శించారు. 6 గ్యారంటీ పథకాలలో కేవలం ఒక పథకాన్ని మాత్రమే అమలు చేసి తాము అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు ప్రకటనలు చేస్తూ ప్రజలను మోసం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని, ఈ ప్రయత్నాలను సిపిఎం తిప్పి కొడుతుందని స్పష్టం చేశారు. గ్రామస్థాయిలో సంక్షేమ పథకాల అమలుపై, అందవలసిన సంక్షేమ పథకాలపై సర్వే నిర్వహించనున్నట్లు, ఈ సర్వే ఆధారంగా క్షేత్రస్థాయిలో ఆ తర్వాత మండల స్థాయిలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ప్రజలను ఎంతో కాలం మోసం చేయలేరని వారు స్పష్టం చేశారు. రైతు రుణమాఫీ కాంగ్రెస్



ప్రభుత్వం అంకెల గారడీలతో రైతులను మోసం చేస్తుందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విమర్శలు చేసుకోవడం మినహా వారు చేసిన అభివృద్ధి ఏమీ లేదని విమర్శించారు. సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయటం వల్లనే ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం అవుతుందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలను నాశనం చేస్తూ, దేశ విచ్ఛిన్న విధానాలను అమలు చేస్తుందని విమర్శించారు. ఈ విధానాలకు సిపిఎం దేశస్థాయిలో పోరాటాలకు త్వరలో జరగబోయే జాతీయ మహాసభలలో రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీ లాగే ఉంది తప్ప సంక్షేమ పథకానికి, ఆరు గ్యారెంటీ పథకాలకు నిధులను ఎలా తీసుకువచ్చి అమలు చేస్తారో స్పష్టం చేయలేదన్నారు. అదేవిధంగా రాష్ట్ర ఆదాయాన్ని ఎలా సమకూరుస్తారో కూడా స్పష్టంగా చెప్పలేదని విమర్శించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు పూర్వ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు మండల కార్యదర్శి కిలారు సురేష్ మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు తుళ్లూరు రమేష్, దొండపాటి సత్యనారాయణ, గుగులోత్ నరేష్, చిట్టిమోదు నాగేశ్వరరావు, తెల్లాకుల శ్రీనివాసరావు, బంధం శ్రీనివాసరావు, కందికొండ శ్రీనివాసరవు, పసుపులేటి నరేష్, తుళ్లూరు రమేష్, నిమ్మల రామారావు, నోముల పుల్లయ్య, పిల్లలమర్రి వెంకట అప్పారావు, మర్రి తిరపతిరావు, కూచిపూడి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

**చింతకాని ప్రభాతవార్త మార్చి 22:**



మండలంలోని చింతకాని, పాతర్లపాడు ,రేపల్లెవాడ గ్రామాల్లో మధురై వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ్ చంద్ర మొక్కజొన్న, వరి పంటలను శనివారం పరిశీలించారు తొలుత ఆయా గ్రామాల్లో పీఎం కిసాన్ యోజన పథకంలో భాగంగా ఫిజికల్ వెరిఫికేషన్ చేశారు చింతకాని పాతర్లపాడు రేపల్లెవాడ ఎన్ఎస్పి ఆయకట్టు పరిధిలోని మొక్కజొన్న వరి పంటలకు ఇంకా నీటి తడులు అవసరం అవుతాయో రైతులను అడగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా స్వర్ణచంద్ర మాట్లాడుతూ యాసంగి సీజన్లో రైతులు ఎక్కువగా యూరియాను ఉపయోగించాకూడదని రైతులకు వివరించారు రైతులందరూ కూడా తగిన మోతాదులో యూరియా వాడవలసినదిగా కోరినారు అత్యధికంగా యూరియా వాడటం వలన కలుగు నష్టాలను రైతులకు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ మానస వ్యవసాయ విస్తరణ అధికారి ఎం తేజ వివిధ గ్రామాల రైతులు పాల్గొనడం జరిగింది.



# ఎండిపోతున్న పంటలను కాపాడండి

## - తక్షణమే కట్టలేరుకు నీటి విడుదల చేయాలి

## - మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల డిమాండ్

**మధిర మార్చి 22 ప్రభాతవార్త :**



పంటలకు నీరు అందక ఎండిపోతున్నాయని తక్షణమే నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని మాజీ జడ్పీ చైర్మన్ బి ఆర్ ఎస్ ఇంచార్జ్ లింగాల కమల్ రాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని గోపవరం తొండల గోపవరం రెవెన్యూ పరిధిలోని సాయిపురం గ్రామ శివారు కట్టలేరు నది పరివాహక ప్రాంతాలలో రైతులు సాగుచేసిన పంటలను ఆయన టిఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. రైతులతో మాట్లాడిన ఆయన కట్లేరుకు నీటి విడుదల చేయకపోవడం వలన చేతికొచ్చే పంటలు ఎండిపోతున్నాయని వారు ఆయన ఎదుట ఆవేదనను వ్యక్తం చేశారు. అనంతరం లింగాల మాట్లాడుతూలంక సాగర్ నుండి కట్టలేరుకు నీరు వస్తాయని ఆ ప్రాంత రైతులు పంటను సాగు చేస్తున్న తరుణంలో కట్టలేరులో నీరు చుక్క లేకపోవడంతో కట్టలేరు నీటిపైనే ఆధారపడి పంటలు పండిస్తున్న రైతు పంటలు ఎండిపోతున్నాయన్నారు. ప్రభుత్వంలో కీలక పాత్ర వహిస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో పంటలు ఎండిపోతున్నాయని, నీటి విడుదల లేకపోవడంతో లేక రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఇప్పటికైనా డిప్యూటీ సీఎం స్పందించి తక్షణమే నియోజకవర్గ పరిధిలో అందుబాటులో ఉన్న వనరుల నుండి నీటి విడుదల చేయడంతో పాటు రైతులను ఆదుకునే దిశగా తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట టిఆర్ఎస్ మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, చిత్తారు నాగేశ్వరరావు తోపాటు పలువురు నాయకులు రైతులు ఉన్నారు.




# రంగస్థలం దేశ కళా సంస్కృతికి పునాది

## - శ్రీ సీతారామాంజనేయ కళ పరిషత్ సేవలు అభినందనీయం

**మధిర మార్చి 22 ప్రభాతవార్త :**



రంగస్థలం నాటక రంగం దేశ సంస్క ృతి కళ వైభవానికి పునాది లాంటిదని రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి, మాజీ జెడ్పిటిసి సూరంశెట్టి నాగభూషణం అన్నారు. పట్టణంలోని లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో గడ్డం సుబ్బారావు నేతృత్వంలోని శ్రీ సీతారామాంజనేయ కళాపరిషత్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి నాటక ప్రదర్శన పోటీలను రెండో రోజు వారు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళలకు కళాకారులకు పుట్టినిల్లుగా మధిర ప్రాంతం బాసిల్లుతున్నదని అన్నారు. రంగస్థల కళాకారులను ప్రోత్స హించడంతోపాటు భావితరాలకు ఈ కలలను అందించే దిశగా ఇటువంటి పోటీలను నిర్వహించడం అభినందనీయమని కళాపరిషత్ అధ్యక్షుడు గడ్డం సుబ్బారావును అభినందించారు. అనంతరం వివిధ ప్రాంతాల నుండి తమ లోని నాటక ప్రతిభను ప్రదర్శించేందుకు వచ్చిన పలువురు కళాకారులు ఏకపాత్రాభినయం నాటక రంగ సీన్ల ప్రదర్శన ను ప్రదర్శించారు. ఒక్కొక్క కళాకారుడు తనదైన శైలిలో ప్రదర్శనలు ఇవ్వడం అలరించింది. కేవలం కలలను కళాకారులను ప్రోత్స హించాలనే లక్ష్యంతో గడిచిన కొన్నేళ్లుగా సీతారామాంజనేయ కళాపరిషత్ నిర్వహిస్తున్న కృషి అభినందనీయమని పలువురు అతిథులు కళాకారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాపరిషత్ గౌరవ అధ్యక్షులు పు తుంబాక శ్రీకృష్ణ ప్రసాద్, కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రావు, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ కాంగ్రెస్ నాయకులు రంగా హనుమంతరావు, దారా బాలరాజు, కర్నాటి రామారావు, నిడమానూరు వంశీ, మునుగోటి వెంకటేశ్వర్లు, అద్దంకి రవి, చక్రి తదితరులు పాల్గొన్నారు.

బోనకల్ నుండి విష్ణుపురం రైల్వే డబ్బింగ్ లైన్ కు క్షేత్రస్థాయి డిజిపిఎస్ సర్వే బోనకల్, ప్రభాతవార్త మండల పరిధిలోగల మోటమర్రి రైల్వే స్టేషన్ నుండి విష్ణుపురం వరకు రైల్వే డబ్బింగ్ లైన్ క్షేత్రస్థాయిలో సర్వే కొరకు మార్కింగ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ రాజీవ్, సర్వే కన్సల్టెన్సీ భరత్ శకావత్, జితేందర్ గోస్వామి మండల తాసిల్దార్ పొన్నం చందర్ మండల్ సర్వేయర్ కృష్ణమూర్తి మండల్ గిర్ధవర్ నవీన్ మొదలగు వారు పాల్గొన్నారు.

# బోనకల్ నుండి విష్ణుపురం రైల్వే డబ్బింగ్ లైన్‌కు క్షేత్రస్థాయి డిజిపిఎస్ సర్వే

**బోనకల్, ప్రభాతవార్త :**



మండల పరిధిలోగల మోటమర్రి రైల్వే స్టేషన్ నుండి విష్ణుపురం వరకు రైల్వే డబ్బింగ్ లైన్ క్షేత్రస్థాయిలో సర్వే కొరకు మార్కింగ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ రాజీవ్, సర్వే కన్సల్టెన్సీ భరత్ శకావత్, జితేందర్ గోస్వామి మండల తాసిల్దార్ పొన్నం చందర్ మండల్ సర్వేయర్ కృష్ణమూర్తి మండల్ గిర్ధవర్ నవీన్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ఆదర్శానికి ప్రతిరూపం ఈ "అక్షర దీపం"

**-నాడు డ్రాప్ అవుట్ స్టూడెంట్ .. నేడు గెజిటెడ్ హెచ్ఎం సావిత్రి**
**-విద్యార్థులకు,యువతకు స్ఫూర్తిదాయకం ఆమె సాధించిన విజయం**
**-ఆనాటి అక్షర దీపం కార్యక్రమం ద్వారా స్ఫూర్తి పొంది నెరవేర్చుకున్న జీవితలక్ష్యం**

**దుమ్ముగూడెం,ప్రభాతవార్త :**

నేటి తరానికి చెందిన ఎంతో మంది విద్యార్థులు, యువకులకు ఆదర్శంగా నిలిచి నాడు అక్షరదీపం కార్యక్రమం ద్వారా ప్రేరేపితురాలై నేడు అనేక అక్షరదీపాలను వెలిగిస్తూ జీవితంలో ఒక లక్ష్యాన్ని చేరుకుని ఎంతోమంది స్ఫూర్తిగా నిలిచిన కే.రేగుబల్లి ఆశ్రమ పాఠశాల గెజిటెడ్ హెచ్ఎం సకినం సావిత్రి విజయగాథ ఎందరిలో స్ఫూర్తినింపుతుంది. దుమ్ముగూడెం మండలం మునసలిమడుగు గ్రామానికి చెందిన సకినం ధర్మయ్య,లక్ష్మీదేవీల నాలుగవ సంతానం సకినం సావిత్రి. ప్రాథమిక స్థాయిలో విద్యను ఆపేసి ఇంటి వద్దే ఉంటున్న సావిత్రికి ఆనాటి ప్రభుత్వం నిర్వహించిన అక్షరదీపం కార్యక్రమానికి ప్రేరేపితురాలై చదువుపై మక్కువ ఏర్పడింది. ఆనాటి అక్షరదీప కార్యక్రమం నేడు ఆమె జీవితంలో వెలుగు నింపింది. చదువుకోవాలని ఆసక్తి కలగడంతో స్థానికంగా ఉన్న పాఠశాలలో సావిత్రి 5వ తరగతిలో చేరింది. ఆమెకు వయస్సు రీత్యా కొందరు ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారుల



సలహాతో పర్ణశాల ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతిలో చేరింది. అప్పటి నుంచి 10వ తరగతి వరకు పర్ణశాలలో చదువుకుంటూ అందరి విద్యార్థులకంటే చదువులో ప్రథమ స్థానంలో నిలిచింది. ఆనాడు పర్ణశాలలో 10వ తరగతి పరీక్షల్లో 45 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ... సావిత్రి అందరికంటే ఎక్కువ మార్కులు తెచ్చుకుని ఉత్తీర్ణత సాధించింది. ఇంటర్ చర్లలో చదివి 49 మంది విద్యార్థుల్లో ఆమె మాత్రమే పాస్



గెజిటెడ్ హెచ్ఎం సావిత్రి

మార్కులు సాధించడం విశేషం. తరువాత భద్రాచలంలో బీఎస్సీ డిగ్రీ చదివింది. కెమిస్ట్రీలో ఆమె ప్రతిభను ఆనాటి అధ్యాపకులు మెచ్చుకున్నారు. డిగ్రీ పూర్తి చేసిన పిదప ఎంబీబీఎస్ ఎంట్రెన్స్ లో ఉత్తీర్ణురాలైనప్పటికి కొన్ని ఆర్థిక ఇబ్బందుల వల్ల అందులో జాయిన్ అవ్వలేదు. ఆమె ఎమ్మెస్సీ కూడా పూర్తి చేసింది. 2000వ సంవత్సరంలో ఐటిడిఏ ద్వారా జీవీవీకే పాఠశాలలో ఎస్‌జీటీ ఉపాధ్యాయురాలుగా పాతబందారుగూడెం గ్రామంలో ఉపాధ్యాయ వృత్తిలో అడుగు పెట్టింది. వృత్యాంతర శిక్షణలో బీఈడీ కోర్సును పూర్తి చేసింది. 2004 స్కూల్ అసిస్టెంట్‌గా ఉద్యోగం పొంది కూనవరం మండలం నర్సింపేట పాఠశాలలో ఉపాధ్యాయురాలు జాయిన్ అయ్యింది. 2013 సంవత్సరంలో కొత్తూరు నారాయణపురం ఆశ్రమ పాఠశాలలో పీజీ హెచ్ఎంగా మరొకసారి పదోన్నతి సాధించి ప్రధానోపాధ్యాయురాలుగా విధులను కొనసాగిస్తూ ఐటిడిఏ అధికారులు, విద్యాశాఖ అధికారుల మన్ననలు పొందింది. ఆమె ప్రతిభకు ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలుగా అవార్డులను సైతం కైవసం చేసుకుంది. గతంలో ఐటిడిఏ పీవోగా పనిచేసిన దివ్య చేతులమీదుగా ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలుగా సత్కారాన్ని అందుకుంది. అనంతరం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత వెంకటాపురం మండలం చింతపల్లిలో ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేసి 2024 ఆగష్టు నెలలో దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరంలో ఉన్న కే.రేగుబల్లి 1 గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల గెజిటెడ్ హెచ్ఎంగా బదిలీపై వచ్చి ప్రధానోపాధ్యాయురాలుగా కొనసాగుతున్నారు. పర్ణశాలలో ఏడవ తరగతి నుంచి చదువుపై మక్కువతో రోజుకు అనేక గంటలు చదువుపైనే దృష్టి సారించిన ఆమె జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొని ఉపాధ్యాయ ఉద్యోగాన్ని సాధించింది. దుమ్ముగూడెం మండలంలోని ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల గ్రామమం అయిన మునసలిమడుగులో జన్మించి నాటి అక్షరదీపం కార్యక్రమంతో ప్రేరేపితురాలై ఒక లక్ష్యాన్ని ఎంచుకుని ఆమె కల నెరవేర్చుకోవడం నేటి



నాటి ఐటిడిఏ పీవో చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న దృశ్యం

విద్యార్థులకు, యువతకు ఎంతో స్ఫూర్తి నింపుతుంది. చదువుకోవడానికి వయస్సుతో పని లేదని, కృషి పట్టుదల ఉంటే విజయం వరించి తీరుతుందనే పదానికి నిదర్శనం సకినం సావిత్రి విజయగాథ. తాను ఈ స్థితిలో ఉండడానికి కుటుంబసభ్యులు, ప్రోత్సాహం ఎంతో ఉందని తన చదువుకు ప్రోత్సహించిన తల్లిదండ్రులు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు, భర్తకు జీవితాంతం రుణపడి ఉంటానని, ఏజెన్సీలోని విద్యార్థులు యువత జీవితంలో లక్ష్యాన్ని ఎంచుకుని తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలను నెరవేర్చాలని ఆమె నేటి యువతరానికి విజ్ఞప్తి చేస్తుంది.

**-ఏజెన్సీకు గర్వకారణం**

భద్రాచలం ఏజెన్సీలోని దుమ్ముగూడెం మండలం మారుమూల గ్రామమైన మునసలిమడుగు గ్రామంలో నిరుపేద ఆదివాసీ కుటుంబంలో జన్మించిన సకినం సావిత్రి సాధించిన విజయం ఏజెన్సీకే గర్వకారణం పడిలెగిసిన కెరటంలా డ్రాప్అవుట్‌గా ఉన్న విద్యార్థి విద్యపై మక్కువతో ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించి జీవితంలో స్థిరపడడం ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా నిలిచింది అనడంలో అతిశయోక్తి లేదు.

# విద్యార్థులు అర్థమయ్యేలా పాఠాలు బోధించాలి

**-ఐటిడిఏ పీవో బి.రాహుల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

గిరిజన విద్యార్థిని విద్యార్థులకు గణిత శాస్త్రం, ఇంగ్లీష్ సబ్జెక్టులలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని వారికి సులభ పద్ధతిలో అర్థమయ్యేలా సంబంధిత లెక్కలకు సంబంధించిన సూత్రాలతో పాటు ఇంగ్లీష్ కూడా అర్థమయ్యే రీతిలో బోధిస్తే పాఠ్యాంశాలు విద్యార్థినిలు సులభంగా అవగతం చేసుకుంటారని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం దుమ్ముగూడెం మండలం మండలంలోని జిన్నెలగూడెం జీపిఎస్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలన అనంతరం





మూడవ తరగతి తరగతి మరియు ఐదవ తరగతి తరగతి విద్యార్థినిలతో కలిసి ఉద్దీపన నకు సంబంధించిన బోధన తీరును తరగతి గదిలో పిల్లలతో బోర్డుపై రాయించి ఆయన పరిశీలించారు. ఉపాధ్యాయులు బోధించిన అంశాన్ని పిల్లల చేత రాయించి దానిలోని సారాంశాన్ని పిల్లల చేత అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థిని విద్యార్థులకు గణితం మరియు వర్క్ బుక్స్ కృత్యాలు వారికి సులభమైన పద్ధతిలో అర్థమయ్యే రీతిలో సూత్రాలలోని సారాంశాలను తెలియజేయడానికే ఉద్దీపకం వర్క్ బుక్స్ ప్రవేశ పెట్టడం జరిగిందని,ముఖ్యంగా టేబుల్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, గణిత శాస్త్రం అంటే పిల్లలు భయపడకూడదని, బేసిక్స్ పై ఏ పిల్లలైతే వెనుకబడి ఉన్నారో వారికి ఈ యొక్క వేదిక గణితం ద్వారా భయాన్ని పోగొట్టాలని అన్నారు. విద్యార్థినిలు తప్పనిసరిగా గణితము ఇంగ్లీష్ పదాలు అర్థం చేసుకోవడమే కాక చదవాలి రాయగలగాలని అన్నారు. ప్రతిరోజు పాఠశాలల్లోనే పిల్లలు అర్థం చేసుకొని నోట్ బుక్ లో రాసుకునే విధంగా చూడాలని కఠినమైన పదాలు ఏమైనా ఉంటే దానికి సంబంధించిన హోంవర్క్ ద్వారా పిల్లలు చేత రాయించుకొని చూడాలని, ఏమాత్రం పొరపాటుగా రాసిన దానికి సంబంధించిన విషయాలు వెంటనే పిల్లలకు తెలియజేయాలని అన్నారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో చదువుతున్న పిల్లలు ఉద్దీపకం వర్క్ బుక్ లోని సారాంశాలు పూర్తిస్థాయిలో అర్థం చేసుకున్నట్లు తాను గుర్తించినట్లు ఇదే విధంగా పిల్లలకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు బోధించి వారి యొక్క నైపుణ్యాలను గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏ టి డి ఓ అశోక్ కుమార్ మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పని కోరు వారందరూ పనులకు హాజరు కావాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 22 – ప్రభాతవార్త:**




జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనులకు పని కోరే ప్రతి ఒక్కరు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో పెద్ద ఎత్తున చేపడుతున్న పనులన్నిటిని త్వరితగతిన పూర్తి చేయడానికి గాను, పని కొరకు చూసే ప్రతి కూలి హాజరుకావాలని కలెక్టర్ కోరారు. ఉపాధి హామీ పథకం పనికోరు వారందరూ 23.03.2025 నుండి 29.03.2025 వరకు వారం రోజులు వేగవంతంగా పనులు పూర్తి చేసేందుకు మరియు ఆర్థిక సంవత్సరం ముగింపు ఉన్నందున పనులు పూర్తి చేసేందుకు పెద్ద ఎత్తున కూలీలు హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగపరచుకొని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామాలలో రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించి ప్రతి వ్యవసాయ భూమిలో ఫామ్ పాండ్ నిర్మాణం చేపట్టాలని సూచించారు.బోర్ ద్వారా వ్యవసాయం చేసే ప్రతి రైతు వ్యవసాయ భూమిలో కచ్చితంగా నీటి గుంటల నిర్మాణం చేపట్టాల్సిందే అని కలెక్టర్ స్పష్టం చేశారు.

## నవమి ఉత్సవాలలో స్వచ్ఛందసంస్థలు అధికారులకు సహకరించాలి

**-భద్రాచలం ఆర్డీవో కే.దామోదర్‌రావు**

**భద్రాచలం, ప్రభాతవార్త :**



వచ్చేనెల 06 మరియు 07వ తేదీలలో జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం పట్టాభిషేకం మహోత్సవాలకు వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించడానికి స్వచ్ఛంద సంస్థలు అధికారులతో సహకరించాలని భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు అన్నారు. శనివారం సాయంత్రం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో భద్రాచలంలో స్వచ్ఛంద సంస్థలు మరియు అధికారులతో భక్తులకు కల్పించవలసిన వసతి సౌకర్యాల గురించి ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎండలు ముదురుతున్నందున భక్తులు ఎండ వేడిమిని సైతం లెక్కచేయకుండా స్వామివారి కళ్యాణం తిలకించడానికి తప్పకుండా కుటుంబ సభ్యులతో వస్తారని అందుకు ఆర్డబ్ల్యూఎస్ మరియు మిషన్ భగీరథ అధికారులు స్వచ్ఛమైన మంచినీరు మజ్జిగ పాకెట్లు సరఫరా చేస్తున్నారని అందుకు స్వచ్ఛంద సంస్థలు మీరు ఈ అధికారులకు సహకరించి మీ సంస్థ ద్వారా వాటర్ పాకెట్లు మజ్జిగ పాకెట్లు భక్తులందరికీ అందే విధంగా చూడాలని ఏ ఒక్క భక్తుడు అసౌకర్యాన్ని గురికాకుండా చూడవలసిన బాధ్యత మన పైన ఉన్నందున ఎక్కువ శాతం మీ స్వచ్ఛంద సంస్థ ద్వారా వాలంటీర్స్ ని నియమించి అందరికీ మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు అందించాలని ఆయన అన్నారు. భక్తులు కళ్యాణం తిలకించేటప్పుడు తప్పనిసరిగా సెక్టార్లలో కూడా మంచినీరు మజ్జిగ ప్యాకెట్లు అందేలా సంబంధిత స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు చొరవ చూపాలని అన్నారు. మజ్జిగ ప్యాకెట్లు మంచినీరు సరఫరా చేసే వాలంటీర్లకు ప్రతి సెక్టార్ కు వెళ్లడానికి గుర్తింపు కార్డులు అందిస్తామని, దానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ భక్తులకు మన ఇంటి మనసులు లెక్క భావించి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, పట్టణ సీఐ బరపాటి రమేష్, ఎస్సై విజయలక్ష్మి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు శ్రీనివాస్, , దామోదర్ రావు రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రానున్న రెండు వారాల్లో ప్లాస్టిక్ రహితంగా కలెక్టరేట్




**కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**వచ్చే వారం నుంచి గర్ల్ ఫ్రైడ్ పర్యటనలను జిల్లా అధికారులు చేపట్టాలి**

**ప్రభుత్వ సిబ్బందికి రెండవసారి హెల్త్ చెకప్ నిర్వహణకు ఏర్పాట్లు**

**పరిపాలనకు సంబంధించి వివిధ అంశాలపై జిల్లా అధికారులతో సమీక్షించిన కలెక్టర్**

ఖమ్మం, మార్చి 22, ప్రభాతవార్త

రానున్న రెండు వారాల్లో సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్లాస్టిక్ వాడకం పూర్తిగా నిషేధించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, శిక్షణా కలెక్టర్ మృణాల్ శ్రేష్టతో లతో కలిసి పరిపాలనకు సంబంధించి వివిధ అంశాలపై జిల్లా అధికారులతో సమీక్షి ంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ...వచ్చే వారం నుంచి గర్ల్ ఫ్రైడ్ పర్యటనలు ప్రారంభం కావాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఆడపిల్లలు పుట్టిన ఇండ్లకు జిల్లా అధికారులు వెళ్లారని, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపి స్వీట్ బాక్స్, జిల్లా యంత్రాంగం తరుపున చిన్న సందేశం అందించి రావాలని అన్నారు. ఆడ పిల్లలు పుట్టిన ఇండ్లకు జిల్లా అధికారులు వెళ్లేందుకు వీలుగా షెడ్యూల్ జిల్లా సంక్షేమ అధికారి తయారు చేసి ప్రతి జిల్లా అధికారికి చేర వేయాలని కలెక్టర్ సూచించారు. అమ్మాయిలు ఇంట్లో పుట్టటం అదృష్టం అనే భావన ప్రజలలో వెళ్లేలా ఈ కార్యక్రమం జరగాలని అన్నారు. మధ్యాహ్న భోజన పథకం సంబంధించి జిల్లా అధికారులు ప్రభుత్వ పాఠశాలలను రెగ్యులర్ గా సందర్శిస్తున్నారని కలెక్టర్ అభినందించారు. భోజన నాణ్యతకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలు, క్షేత్ర స్థాయి పరిస్థితులపై అధికారుల ఫీడ్ బ్యాక్ తీసుకుంటేందుకు త్వరలోనే సమావేశం నిర్వహిస్తామని అన్నారు. 10వ తరగతి పరీక్షల నేపథ్యంలో ప్రతి రోజు సాయంత్రం జిల్లా అధికారులు విద్యార్థుల ఇంటికి వెళ్లి విద్యార్థి పరీక్షల సన్నద్ధతను గమనించాలని, వారి తల్లితండ్రులతో ఇంటరాక్ట్ అవుతూ విద్యార్థికి నాణ్యమైన ఆహారం అందించడం, ఒత్తిడి లేకుండా ఉండటం వంటి అంశాలపై అవగాహన కల్పించాలని అన్నారు. ఖమ్మం సమీకృత జిల్లా కలెక్టరేట్ ను ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని, క్యాంటీన్ లో కూడా ప్లాస్టిక్ కాకుండా స్టీల్ వస్తువులు మాత్రమే వాడాలని, అవసరమైన మేర డిష్ వాషర్లు కూడా తెప్పిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ సమావేశాల్లో ప్లాస్టిక్ వాటర్ బాటిల్ లను నిషేధించాలని కలెక్టర్ తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్లో పనిచేసే సిబ్బందికి కూడా స్టీల్ బాటిల్స్ అందించేందుకు చర్యలు తీసుకుంటామని, ప్రతి శాఖ నుంచి అవసరమైన బాటిల్స్ వివరాలు అందించాలని అన్నారు. రాబోయే 2 వారాల్లో ప్లాస్టిక్ వాడకం పూర్తి స్థాయిలో తగ్గించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. మండలాల్లోని తహసిల్దార్, ఎంపిడిఓ కార్యాలయాల్లో కూడా ప్లాస్టిక్ నివారణకు ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. కలెక్టరేట్ లో మెడిటేషన్ సెషన్స్ మధ్యాహ్నం పెట్టెందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. ఒత్తిడి లేకుండా వర్కింగ్ వాతావరణం ఉండాలని అన్నారు. రాబోయే 2 వారాల్లో ప్రభుత్వ సిబ్బందికి రెండవసారి హెల్త్ చెక్ అప్ ఉంటుందని అన్నారు. క్రచ్ సెంటర్ లో వేసవి రానున్న దృష్ట్యా ఏసి ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఖమ్మం ఆసుపత్రి ఎదురుగా వాల్ ఆఫ్ కైండ్ నెస్ ఏర్పాటు చేశామని, జిల్లా అధికారులు కూడా పరిశీలించి, దీనిపై స్టాఫ్ కు సమాచారం అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, డీఆర్వో ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏఓ అరుణ, కలెక్టరేట్ లోని జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం సిటీ




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరు, ఖమ్మం రూరల్

## రేషన్ కార్డుతో ముడి పెట్టకుండా రాజీవ్ యువ వికాస్ పథకాల దరఖాస్తు స్వీకరించాలి

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి కేలోతు లక్ష్మణ్**

రఘునాథపాలెం మార్చి 22 ప్రభాతవార్త



నిరుద్యోగ యువతీ యువకులకు ప్రభుత్వ ఉపాధి కల్పించుట కు ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం దరఖాస్తు చేయుటకు రేషన్ కార్డుకు ముడి పెట్టడంతో అవకాశం ఉన్న అనేక మంది యువకులు అనర్హులుగా మిగిలిపోతున్నారు, కాబట్టి ప్రభుత్వం పథకాన్ని రేషన్ కార్డు లేకుండా ఆన్లైన్ చేయుటకు అవకాశం కల్పించాలని శనివారం ఒక ప్రకటనలోసిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రఘునాథపాలెం మండల కార్యదర్శి కేలోత్ లక్ష్మణ్ ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వం పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వకపోవడం వలన పెళ్లిళ్లు చేసుకొని. ఇద్దరి పిల్లలున్న రేషన్ కార్డు రాకపోవడంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి అనర్హులుగా మిగిలి ఉన్నారు. ఈ ప్రభుత్వం గడిచిన 14 నెలలో కొత్త రేషన్ కార్డులు ఇస్తామని చెప్పి పాత రేషన్ కార్డులో ఉన్న పేర్లను డిలీట్ చేయించండి కొత్త రేషన్ కార్డు ఇస్తాము అని చెప్పే పాత రేషన్ కార్డులో ఉన్న పేర్లను డిలీట్ చేయించడం వలన ఈ పథకానికి అర్హులులేకుండా. మిగిలిపోతున్నారు కాబట్టి ప్రభుత్వం ఆలోచించి ఈ పథకం కింద అర్హులుగా ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ యువకులకు రేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఆఫ్లైన్ దరఖాస్తు తీసుకోవాలని ఆయన కోరారు లేని పక్షంలో నిరుద్యోగ యువకులను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.

## పది పరీక్షా కేంద్రాల బందోబస్తు ఏర్పాట్ల తనిఖీ




**అదనపు లా అండ్ ఆర్డర్ డీసీపీ ప్రసాదరావు**

క్రైమ్ ఖమ్మం మార్చి 22 ప్రభాతవార్త

పదవ తరగతి పరీక్ష కేంద్రాల ఏర్పాట్లు ను జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ లా అండ్ ఆర్డర్ జీ ప్రసాద్ రావు శనివారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు, పోలీస్ కమిషనర్ కమిషనరేట్ పరిధిలోని 97 కేంద్రాల్లో కొనసాగుతున్న పరీక్షల పనితీరు బందోబస్తు వివరాలను అడిగి తెలుసుకున్నారు, నగరంలోని మామిళ్ళగూడెం, వివేకానంద విద్యాలయాల్లో కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు, ఆయా ప్రాంతాల్లో 163 బిఎన్ఎస్ఎస్ అమల్లో ఉన్న నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి సూచన లు చేశారు, ట్రాఫిక్ అంతరాయం లేకుండా నిరంతరం పెట్రోలింగ్ పాటిస్తూ బందోబస్తు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అప్రమత్తంగా ఉండాలని వివరించారు, పరీక్షలు జరుగుతున్న ప్రాంతాల్లో ఊరేగింపును ధర్నాల్లో ప్రచారాలు మైకులు డీజేలతో ఎవరు కనిపించడం కఠిన చర్య తీసుకోవాలని ఆదేశించారు, జిరాక్స్ స్టేషనరీ షాపులు సమయాలలో మూసివేసి విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు,

## సదరన్ క్యాంప్‌లో దివ్యాంగులకు అవసరమైన వసతుల కల్పన

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**నిర్ధారణ పరీక్షల తర్వాత యూ.డి.ఐ.డి. కార్డు జనరేట్**

**సదరం క్యాంప్ ఏర్పాట్లపై జిల్లా ప్రధాన ఆసుపత్రి సందర్శించి పలు సూచనలు**

ఖమ్మం, మార్చి 22, ప్రభాతవార్త

సదరం క్యాంప్ నిర్వహణ సమయంలో దివ్యాంగులకు అవసరమైన వసతులను కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సదరం క్యాంప్ ల కోసం జిల్లా ప్రధాన ఆసుపత్రి వద్ద చేయవలసిన ఏర్పాట్లను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, శిక్షణా కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ. దివ్యాంగులకు అందించే యూ.డి.ఐ.డి. కార్డులు మన రాష్ట్రంలో మాత్రమే కాకుండా ఇతర రాష్ట్రాలలో కూడా ఉపయోగపడతాయని, నూతనంగా యూ.డి.ఐ.డి. కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులకు ఆసుపత్రిలో నిర్ధారణ పరీక్ష కోసం సదరం స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని అన్నారు. దివ్యాంగులు నిర్ధారణ పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన ప్పుడు వారికి అవసరమైన వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో వికలాంగత్వం నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు సమయంలో దివ్యాంగులకు రిసెప్షన్ సెంటర్, కుర్చీలు, నీడ కోసం ఏర్పాటు, త్రాగునీరు, టాయిలెట్స్, ర్యాంప్ వంటి వసతులు కల్పించాలని అన్నారు. నిర్ధారణ పరీక్షలు అనంతరం ప్రతి దివ్యాంగుడి యొక్క వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతంతో వివరాలను, దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా యూ.డి.ఐ.డి. పోర్టల్ లో నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, డా. రాంబాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## నగరంలో వింత శబ్ద వాహనాలపై కొరడా

**బుల్లెట్ మోడీ ఫైర్ సైలెన్సర్ల తొలగింపు**

**స్పెషల్ డ్రైవ్ లో 300 ద్విచక్ర వాహనాలు**

క్రైమ్ ఖమ్మం మార్చి 22 ప్రభాతవార్త

నగరంలో విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న వింత శబ్ద వాహనాలపై కొరడా ఝులిపించారు, జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు ఆదేశాల మేరకు నగర ట్రాఫిక్ ఏసిపి బాణాల శ్రీనివాసులు ఆధ్వర్యంలో శనివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 300 వాహనాలను గుర్తించారు, ప్రధానంగా బుల్లెట్ వాహనాల మోడిఫైడ్ సైలెన్సులను తొలగించి భారీగా జరిమానాలు విధించారు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జిల్లెల్ల మాల మోహన్ బాబు పర్యవేక్షణలో ఒక్కొక్క వాహనదారుడు కి రూ1000 చొప్పున జరిమాన వేశారు, ఈ కోణంలో300 వాహనాలు పట్టుబడగా వాటిలో 23 సైలెన్సర్లు తొలగించి కఠిన చర్యలు తీసుకున్నారు, కొందరు యువకులు వాహనాలకు సంబంధిత సంస్థ ఇచ్చిన సైలెన్సర్లను మార్పు చేసి వింత శబ్దం వచ్చే వాటిని అమర్చి రోడ్డుమీద అకస్మాత్తుగా నడుపుతూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు, ఈ నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసులు తీవ్రంగా వరుల నుంచి అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు బుల్లెట్ వాహనాలు నడిపి వారికి పలు సూచనలు చేశారు, ఇకమీదట ప్రజలకు ఇబ్బంది కలిగే రీతిలో వాహనదారులు వింత శబ్ద సైలెన్సర్లను అమర్చిన యెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్లు సాగర్ రవి సిబ్బంది పాల్గొన్నారు

# ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

**- లోకల్ అవసరాలకు ఉచితంగా ఇసుక ఇవ్వాలి**

**- ఇసుక అక్రమ రవాణాలో పాత్ర దారులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**- పినపాక మాజీ ఎమ్మెల్యే , బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు**

**- మణుగూరులో బీఆర్ఎస్ పార్టీ భారీ ధర్నా**

మణుగూరు, ప్రభాతవార్త, 22ః






ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని, లోకల్ అవసరాలకు ఉచితంగా ఇసుక ఇవ్వాలని, ఇసుక అక్రమ రవాణాలో పాత్ర దారులైన అధికారును కఠినంగ శిక్షించాలని పినపాక మాజీ ఎమ్మెల్యే , బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రదర్శన, ధర్నా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాటలకు, చేతలకు పొంతన లేదని, ఇసుకాసురలపై ఉక్కుపాదం అంటూనే స్థానిక కాంగ్రెస్‌పార్టీ నాయకులతో అక్రమ ఇసుక తరలింపుకు బరితెగించారన్నారు. వందలాది లారీల్లో ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారన్నారు. అధికలోడుతో వెళ్లడంవలన రోడ్లన్నీ గుంతలమయమై అనేకమంది ప్రమాదాలకు గురై చనిపోతున్నారన్నారు. అయినప్పటికీ రహదారుల పున:నిర్మాణ ప్రక్రియ చేసే పరిస్థితి లేదన్నారు. పినపాక, కరకగూడెం మండలాల్లో పెద్దవాగుపై గుండాల, ఆళ్లపల్లి, పాల్వంచ మండలాల్లో కిన్నెరసానిపై, మణుగూరు, భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం, వాజేడు, ఏటూరునాగారం, మంగపేట, పినపాక మండలాల్లో గోదావరినదిలో ఇసుక దొంగలు అక్రమంగా ఇసుక రవాణా చేస్తుంటే పట్టించుకునే నాధుడేలేడని అన్నారు. అక్రమ ఇసుక రవాణా పాత్రదారులైన అధికారులపై రాష్ట్ర ఉన్నతాధికారులు కఠినచర్యలు తీసుకోవాలన్నారు. పై అధికారుల నుంచి మౌఖికంగా ఇసుక లారీల విషయంలో పట్టించుకోవద్దనే ఆదేశాలురావడంతో స్థానిక పోలీసు అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదని ఆయన ఆరోపించారు. ఇదే అదనుగా కొంతమంది లంచగొండి అధికారులు అవకాశాన్ని సొమ్ముచేసుకొని ఇష్టారాజ్యంగా లక్షల్లో వసూళు చేస్తూ దగ్గరుండి బోర్డర్ దాటిస్తున్నారన్నారు. ఒక్క బూర్గంపాడు మండలంలోనే ఏడు చోట్ల అక్రమంగా అసుక క్వారీలు నడుస్తున్నాయని, రాత్రి అవ్వగానే యంత్రాలు పెట్టి యదేశ్చగా ఇసుక తవ్వి రవాణా చేస్తున్నారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ ఇసుక రవాణాకు తహశీల్దార్లు లైసెన్సులు ఇస్తున్నారని, అక్రమార్కులకు రెడ్‌కార్పెట్ పరిచేవిధంగా వ్యవహరిస్తున్నారన్నారు. నిరుపేదలు, రైతులు ఇంటి అవసరాలకు ట్రాక్టర్ ద్వారా ఇసుక తెచ్చుకుంటే స్థానిక అధికారులు హడావుడిచేస్తూ కేసుల పేరుతో పోలీస్‌స్టేషన్ల చుట్టూ ప్రదక్షిణలు చేసేలా ప్రవర్తిస్తున్నారన్నారు. కొంతమంది అధికారులు ముట్టజెప్పనిదే వదిలేది లేదంటూ తమ చుట్టూ తిప్పుకుంటున్నారన్నారు. కొంతమంది అధికారులు మరింత అత్యుత్సాహం ప్రదర్శిస్తూ బీఆర్ఎస్ నాయకులపై కేసులు నమోదుచేస్తూ కాంగ్రెస్‌పార్టీ నాయకులను వదిలేస్తున్నారన్నారు. స్థానిక అవసరాలకు ఇసుక ఉచితంగా ఇవ్వకుంటే పెద్దఎత్తున బీఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ మండల, పట్టణ కన్వీనర్లు కుర్రి నాగేశ్వరరావు, కుంటా లక్ష్మణ్, మాజీ జడ్పీటీసీ పోశం నర్సింహారావు, వట్టం రాంబాబు, అడపా అప్పారావు, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, అక్కి నర్సింహారావు, ముద్దంగుల కృష్ణ, మేకల రవి, కలగుర శంకర్, రుద్ర వెంకట్, రామకోటి, ఉద్దండు, రమణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.




# సింగరేణి సీఎంవో సుజాతకు ఘన సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, 22ః



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలో శనివారం సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్(సీఎంవో) పన్నెం సుజాతను ఘనంగా సన్మానించారు. మణుగూరు ఏరియాలో పర్యటించిన సంస్థ డైరెక్టర్(పీపీ) కొప్పుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్‌తోపాటు ఏరియా అధికారులు ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ నెల 31న ఉద్యోగ విరమణ చుయనున్న సందర్భంగా సన్మానించి ఆమె సేవలను కొనియాడారు. పన్నెం సుజాత శేష జీవితం సుఖమయంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కేపీయూజీ ఏజెంట్ వవీరభద్రరావు, పీకేఓసీ పీవో, మణుగూరు ఓసీల పీవోలు లక్ష్మీపతిగౌడ్, శ్రీనివాసచారి, డీజీఎంలు ఎస్. రమేష్, కె. వెంకటరావు, ఎం. అనురాధ, డాక్టర్ శేషగిరిరావు, మధన్‌నాయక్, శ్రీనివాసమూర్తి, ప్రాజెక్టు ఇంజనీర్ వీరభద్రుడు, మణుగూరు మేనేజర్ బి. వెంకటేశ్వర్లు, సెక్యూరిటీ ఆఫీసర్ కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి వద్దకే రాములోరి ముత్యాల తలంబ్రాలు

**- ఆర్‌టిసి డిఎం శ్యాంసుందర్**

పినపాక ప్రభాత వార్త, మార్చి 22:



శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా భద్రాచలం పుణ్యక్షేత్రంలో అత్యంత వైభవంగా జరగనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ తాళంబ్రాలు ఇంటి వద్దకే చేరవేయుటకు తెలంగాణ రాష్ట్ర ఆర్ టి సి కార్గో సేవలను అందిస్తుందని మణుగూరు డిపో మేనేజర్ శ్యాంసుందర్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేవలం 151 రూపాయల చెల్లింపుతో ముత్యాల తలంబ్రాలను, అక్షింతలను భక్తుల ఇంటి వద్దకే చేరవేస్తామని అయన తెలిపారు. ముత్యాల తలంబ్రాలు బుకింగ్ కొరకు మణుగూరు డిపో పరిధిలోని కార్గో ఏజెంట్లను సంప్రదించాలని తెలిపారు. మండల పరిధిలోని ఇ బయ్యారంలో బుకింగ్ కొరకు 9392525515 నెంబర్ను సంప్రదించగలరని తెలిపారు. టీజీ ఆర్టీసీ కార్గో రీజినల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ హరివర్మ, ఇ బయ్యారం ఏజెంట్ గుండు నర్సింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అధికోత్పత్తికి పాటు పడాలి

**- ఇప్పటికే 100లక్ష టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించడం అభినందనీయం**

**- మణుగూరు ఏరియాలో పర్యటించిన డైరెక్టర్(పీపీ) కొప్పుల వెంకటేశ్వర్లు**

మణుగూరు, ప్రభాతవార్త, 22ః



ప్రతి ఒక్కరూ సమిష్ట కృషితో 2024-25 ఏరియా టార్గెట్126.5లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలని, అధికోత్పత్తికి అందరూ పాటు పడాలని సింగరేణి సంస్థ డైరెక్టర్(పీపీ) కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన తొలుత పీకేఓసీ-2 గనిని వ్యూపాయింట్ ద్వారా బొగ్గు ఉత్పత్తిని, ఓబీ వెలికి తీతను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మణుగూరు ఏరియా నుండి పెరుగుతున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించుటకు శ్రామీక శక్తితో పాటు యాంత్రిక శక్తి ఎంతో అవసరమని అన్నారు. అధికోత్పత్తికి అవసరమైన అన్ని రకాల వనరులను యాజమాన్య వెంటనే కల్పిస్తుందన్నారు. సింగరేణి సంస్థలోనే మణుగూరు ఏరియా బొగ్గు ఉత్పత్తి సాధనలో అగ్రబాగాన నిలుస్తుందన్నారు. ఇప్పటికే ఇప్పటికే పీకేఓసీ-2లో 100లక్ష టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించడం అభినందనీయమని, భవిష్యత్‌లో మర్ని రికార్డులను ఏరియాలో అధిక మించేందుకు ఇదే స్ఫూరితో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం జీఎం దుర్గం రామచందర్, ఎస్వోటూ జీఎం డి. శ్యామ్‌సుందర్, ఏరియా ఇంజనీర్ ఆర్ శ్రీనివాస్, కేపీయూజీ ఏజెంట్ వవీరభద్రరావు, పీకేఓసీ పీవో, మణుగూరు ఓసీల పీవోలు లక్ష్మీపతిగౌడ్, శ్రీనివాసచారి, డీజీఎంలు ఎస్. రమేష్, కె. వెంకటరావు, ఎం. అనురాధ, డాక్టర్ శేషగిరిరావు, మధన్‌నాయక్, శ్రీనివాసమూర్తి, ప్రాజెక్టు ఇంజనీర్ వీరభద్రుడు, మణుగూరు మేనేజర్ బి. వెంకటేశ్వర్లు, సెక్యూరిటీ ఆఫీసర్ కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వంటపాత్రలు పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, 22 ః

మణుగూరు మండల పరిధిలోని 42ప్రభుత్వ పాఠశాలలకు శనివారం మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి వంటపాత్రలు పంపిణీ చేసినట్లు ఎంఈవో స్వర్ణజ్యోతి తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీఎస్‌లు తదితరులు పాల్గొన్నారు.



# తుమ్మలచెరువులో రోయింగ్ ట్రైనింగ్

అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 22:



మండలంలోని తుమ్మల చెరువులో ఆర్మీ లో 20 సంవత్సరాలు పనిచేసిన ఎలమంచిలి కిరణ్ అనే రిటర్డ్ ఆర్మీ జవాన్ రోయింగ్ ట్రైనింగ్ ఇస్తున్నారు. కిరణ్ అనే రిటర్డ్ ఆర్మీ స్వగ్రామం ఖమ్మం జిల్లా లోని సత్తుపల్లి గ్రామం. భద్రాది కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు తుమ్మల చెరువులో రోయింగ్ ట్రైనింగ్ ఇవ్వటానికి అశ్వాపురం వచ్చానని ఈ ప్రాంతంలో రోయింగ్ సెంటర్ ప్రారంభిస్తున్నారని ఈ నేపథ్యంలో నన్ను పిలిచి కోచ్ గా బాధ్యత లు ఇచ్చారని ఇప్పటివరకు 20 మందికి ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది అని కిరణ్ తెలిపారు. రోయింగ్ స్పోర్ట్స్ అనేది ప్రతి ఒక్కరికి ఉపయోగపడుతుందని భద్రాద్రి జిల్లా కలెక్టర్ అశ్వాపురం మండల ప్రజలకు చక్కని అవకాశాన్ని ఇచ్చినందుకు మండల ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఈ క్రీడల్లో రాణిస్తే చదువులోనూ, ఉద్యోగాల్లో ఈ రోయింగ్ స్పోర్ట్స్ ఉపయోగపడుతుంది అని అంతర్జాతీయ రోయింగ్ క్రీడాకారుడు, రిటర్డ్ ఆర్మీ జవాన్ తెలిపారు.

# కార్మిక వ్యతిరేకంగా మారుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం: టియుసిఐ



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని టి యు సి ఐ జిల్లా నాయకులు షేక్ యాకుబ్ షా వలి అన్నారు. ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) ఇల్లందు ఏరియా కమిటీ నాయకుల ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ, సిపిఐఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి నాయిని రాజుతోపాటు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు, కంచర్ల జమలయ్య, టియుసిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శి ఆర్ మధుసూదన్ రెడ్డి, షేక్ యాకుబ్ షావలి ఉపాధ్యక్షులు గోనెల రమేష్, వై గోపాలరావు సహాయ కార్యదర్శి పెద్ద బోయిన సతీష్, బోళ్ల సీతారాములు బొల్లి రవి, ఇల్లందు ఏరియా కమిటీ, నాయకులు ఇఫ్టు జిల్లా అధ్యక్షులు,కే సారంగపాణి, తదితర నాయకులను అర్ధరాత్రి పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించడాన్ని తీవ్రంగా ఖండించారు. హైదరాబాద్ ఇందిరా పార్కులో శనివారం కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ధర్నాకు పోలీస్ పర్మిషన్ ఇచ్చిందన్నారు. పర్మిషన్ ఉన్న ముందస్తు అరెస్టులు చేయడం కెసిఆర్ నియంత పాలనను, మించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పరిపాలన చేస్తుందని, అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో, కార్మికుల కనీస వేతనాల ఐదు జీవోలను విడుదల చేసిందని ఈ జీవోలు అమలుకు రాకుండా గెజిట్లు విడుదల చేయలేదని వెంటనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం గెజిట్ విడుదల చేయాలని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసనకు పిలుపునిస్తే ఈ నిరసనకు వెళ్ళనీయకుండా అప్రజాస్వామికంగా కార్మికుల్ని నాయకుల్ని అరెస్టు చేయడం సిగ్గుచేటు అన్నారు. అరెస్టులు బెదిరింపులతోటి ప్రజా పాలనను ఎంతోకాలం నడపలేరని, కెసిఆర్ లాగా ఫామ్ హౌస్కు పరిమితమయ్యే విధంగా రాబోయే రోజుల్లో మీకు కూడా వస్తాయని గుర్తు చేశారు. ఐఎన్టియుసి కార్మికులు నాయకులు, ఈ అరెస్టులపై మాట్లాడాలని వారు కోరారు.తక్షణమే కార్మికులకు కనీస వేతనాలు ఇచ్చేందుకు గెజిట్లను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసెంబ్లీ నడుస్తున్న సందర్భంగా ఈరోజు కార్మిక సంఘాల జేఏసీ నాయకులను చర్చలకు పిలవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టి యు సి ఐ ఇల్లందు ఏరియా అధ్యక్ష కార్యదర్శులు పాయం వెంకన్న, మహల్లెల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు వీరన్న, బోళ్ల సీతారాములు బొల్లి రవి పాల్గొన్నారు.

# ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్ష ఎన్నికల్లో త్రిముఖ పోటీ

**ఇల్లందు అర్బన్, మార్చి 22, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఆదేశానుసారం ఇల్లందు కోర్టు నందు 202526 సంవత్సరానికి గాను న్యాయవాదుల ఎన్నికలకు నామినేషన్లు దాఖలైనవి. ముఖ్యంగా బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి త్రిముక పోటీ నెలకొంది. నామినేషన్లు వేసిన వారిలో బి. రవికుమార్ నాయక్, కాంపల్లి ఉమామహేశ్వరరావు, కలవల సుధాకర్ రేసులో ఉన్నారు. ప్రధాన కార్యదర్శి పోటీకి కీర్తి కార్తిక్, సువర్ణపాక సత్యనారాయణ నామినేషన్లు దాఖలు చేశారు. కోశాధికారికి మూడు వినోద్, సపవత్ బన్సీలాల్ నామినేషన్లు వేయగా వీరి భవితవ్యం ఈనెల 27న జరగబోయే ఎన్నికల్లో తేలనుంది. ఉపాధ్యక్షుడిగా కాసిం, సంయుక్త కార్యదర్శిగా సిహెచ్. నవీన్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో మొత్తం50 మంది లాయర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఎన్నికల అధికారులుగా సీనియర్ న్యాయవాదులు ఎన్. చెన్నకేశవరావు, దంతాల ఆనంద్ వ్యవహరించనున్నారు.

# భారతదేశం గొప్ప మేధావులను కోల్పోయింది

**- పి.వై.యల్ పి.డి.ఎస్.యు.**

గుండాల, మార్చ్ 22 ప్రభాతవార్త:



కామ్రేడ్ భగత్ సింగ్ ,రాజగురు సుఖదేవుల 94వ వర్ధంతి సభల పోస్టర్లను గుండాల మండల కేంద్రంలో పిడిఎస్యుపివైఎల్ కార్యకర్తల ఆధ్వర్యంలో శనివారం విస్తృతంగా వేయటం జరిగింది. ఈ సందర్భంగా పివైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి మంగయ్య. పి. డి.యస్. యు.జిల్లా సహాయ కార్యదర్శి బి నరేందర్ లు మాట్లాడుతూ భారత స్వాతంత్ర ఉద్యమంలో అనేకమంది ఉద్యమకారులు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర ఉందన్నారు. భగత్ సింగ్ అతి చిన్న వయసులోనే దేశ స్వాతంత్రం కోసం ఆలోచించిన గొప్ప మేధావి అని వారన్నారు. 12 సంవత్సరాల వయసులోనే భారతదేశంలో జరిగిన జలియన్వాలాబాగ్ ఘటనను చూసి చలించిపోయాడని, ఆనాడు ఆంగ్లేయులు లాలా లజపతిరాయ్ లాంటి గొప్ప నాయకులను లాటి ఛార్జ్ చేసి చంపినప్పుడు నెల రోజుల్లోనే ప్రతీకారం తీర్చుకుంటానని సాండర్స్ అనే పోలీస్ అధికారిని కాల్చి చంపి భారతీయులకు మనోధైర్యాన్ని కల్పించిన గొప్ప నాయకుడు అన్నారు. అలాగే ఆంగ్లేయులు భారతీయ ఉద్యమకారులను అణిచివేయడానికి అనేక నల్ల చట్టాలను ఢిల్లీ పార్లమెంటులో ప్రవేశపెట్టినప్పుడు, వాటిని రద్దు చేయాలని పొగ బాంబులు విసిరి కళ్ళు తెరిపించిన మహా మేధావి అని వారన్నారు. కామ్రేడ్ భగత్ సింగ్, రాజగురు, సుఖదేవులను బ్రిటీష్ వారు 1931 మార్చి 23న ఉరి తీశారని వారి మరణము ఆంగ్లేయులను భారతదేశము నుండి తరిమికొట్టే విధంగా ఉత్సాహభరితులను చేసిందని వారన్నారు. రేపు జరిగే భగత్ సింగ్, రాజగురు, సుఖదేవుల 94వ వర్ధంతిని గుండాల మండలంలోని ప్రతి పల్లెల్లో విస్తృతంగా నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి వో ఏ లు ఇల్లందు డివిజన్ కార్యదర్శి సనప సుగుణ రావు, గుండాల మండలం అధ్యక్షులు శ్రావణ్, నరేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జేవిఆర్ఓసీని సందర్శించిన సేఫ్టీ జిఎం



**సత్తుపల్లి మార్చి 22 ప్రభాతవార్త :**

సత్తుపల్లి జలగం వెంగళరావు ఉపరితల గనినీ కార్పొరేట్ కార్యాలయ కొత్తగూడెం జనరల్ మేనేజర్ ( సేఫ్టీ ) చింతల శ్రీనివాస్ రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ కేజీ తివారితో కలిసి శనివారం సందర్శించడం జరిగింది. అనంతరం ఆయన ఉద్యోగులతో మాట్లాడుతూ ఎటువంటి తొందరపాటు చర్యలకు పాల్పడకుండా రక్షణతో కూడిన బొగ్గు తీయాలని సూచించారు. అలాగే రక్షణ విషయంలో యాజమాన్యం తీసుకుంటున్నటువంటి చర్యలను ప్రత్యక్షంగా చూసి శ్రీనివాస్ సంతృప్తి వ్యక్తం చేశారు. రక్షణ విషయంలో రాజీ పడవలసిన అవసరం లేదని సంబంధిత అధికారులకు సూచనలు సలహాలు శ్రీనివాస్ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి ఎన్వీఆర్ ప్రహ్లాద్ కొత్తగూడెం ఏరియా రక్షణ అధికారి మొక్కపాటి వెంకటేశ్వరావు ప్రాజెక్ట్ ఇంజనీరు డి శ్రీనివాసరావు సూపర్డెంట్ ఆఫ్ మైన్స్ బి రాజేశ్వరరావు ఇతరఅధికారులు పాల్గొన్న వారిలో ఉన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిజెపి నూతన అధ్యక్షుడునీ కలిసిన హత్తిరామ్



**టేకులపల్లి, ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిజెపి నూతన అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన గిరిజన ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వి. హాతిరాం నాయక్. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిజెపి నూతన అధ్యక్షుడు గా మరల ఎన్నికైన బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి విద్యార్థి దశ నుండే ఏబీవీపీలో పని చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లా బిజెపి అధ్యక్షులుగా చేసిన పనితనాన్ని గుర్తించి మరలా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా నియమించడం జరిగింది. వారి అధ్యక్షతన పార్టీ బలోపేతం అవుతుందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో వారి ఆధ్వర్యంలో 50 కంటే ఎక్కువ స్థానాన్ని గెలుచుకుంటామని ఆశ భావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ధరావత్ బాలాజీ నాయక్, జరుపుల రామచంద్రనాయక్ ,టేకులపల్లి మండల ప్రధాన కార్యదర్శి బాధావత్ సురేష్ నాయక్, ఈ. శంభు , నవీన్ , నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిసిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, సొసైటీ చైర్మన్ లక్కినేని



**టేకులపల్లి, మార్చి 22, ప్రభాతవార్త:**

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను హైదరాబాద్లో తన స్వగృహంలో మాజీ ఎమ్మెల్యే బాణోత్ హరి ప్రియా నాయక్ ,బిఆర్ఎస్ జిల్లా నాయకులు బేతంపూడి సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్రావు శనివారం పుష్పగుచ్ఛం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. లక్కినేని సురేందర్రావు మాట్లాడుతూ అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించినప్పుడు నాయకులు కార్యకర్తలకు బిఆర్ఎస్ అండగా ఉంటుందని తెలియజేయడానికి ఖమ్మం సబ్ జైల్లో ఉన్న నన్ను, భూక్య రాజును పరామర్శించడానికి వచ్చినందుకు కృతజ్ఞత భావంతో కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, మండల అధ్యక్షుడు వరప్రసాద్ గౌడ్, మాజీ సర్పంచ్ మాలోత్ ఫుల్ సింగ్ నాయక్, ఉద్యమ నాయకుడు కుమ్మరి కిరణ్ కుమార్, ప్రచార కార్యదర్శి ఇస్లావత్ బాలు నాయక్, సురేష్, రవి శంకరాచారి పరిధిలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్ట్‌లను ఖండించండి

దమ్మపేట రూరల్, మార్చి22, ప్రభాతవార్త :




చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి హైదరాబాద్ వెళ్ళేందుకు సిద్ధమవుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులను, కాంట్రాక్ట్ కార్మికులకు మద్దతు ప్రకటించడం పట్ల సిఐటియు కార్మిక నాయకులను శనివారం స్థానిక పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వామపక్ష నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిత్యం పోరాడే వామపక్ష నాయకులను అరెస్ట్‌లు చేయడాన్ని ఖండించాలని కోరారు. అక్రమ అరెస్ట్‌లతో భయాందోళనకు గురిచేసే ప్రయత్నం విరమించుకోవాలన్నారు. కనీస వేతనాల చట్టపరిదిలోని షెడ్యూల్ ఎంప్లాయ్‌మెంట్స్‌తో కనీసవేతనాల డ్రాఫ్ జీవోలను సవరించి వెంటనే వేతనాలు పెంచేందుకు గెజిట్ ముద్రించాలని , అందుకు నిరసనలు తెలిపేందుకు యత్నించిన కార్మిక సంఘాలను మద్దతుదార్లను ముందస్థుగా అరెస్ట్‌లు చేయడం సరికాదన్నారు.అరెస్ట్ ఐన వారిలో కార్మిక నాయకులు కొప్పుల శ్రీనివాస్, బత్తుల సాయి, బోగిం సత్యంలు ఉన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం

దమ్మపేట రూరల్, మార్చి22, ప్రభాతవార్త :

నేడు మండల కేంద్రంలో విద్యుత్ ఫీడర్ మరమ్మతుల దృష్ట్యా దమ్మపేట టౌన్ పరిధిలో ఉదయం 9గంటలనుండి మధ్యాహ్నాం 1గంట వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని టౌన్ ఎఇ సురేష్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు సకాలంలో సహకరించగలరని, అంతరాయనికి చింతిస్తున్నట్లు తెలిపారు.

# విద్యార్థులకు మెరుగైన ఫలితాలు సాధించాలి

మధిర రూరల్, మార్చి 22, ప్రభాతవార్త:




విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ ఆన్‌బేబీ సూచించారు. శనివారం మధిరలోని సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మెడల్స్, ప్రశంసాపత్రాలను అందజేశారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రొవిన్షియల్ సుపీరియల్ సిస్టర్ లిల్లీ కుట్టీ, ఆర్‌సీఎం చర్చి పాదర్ శాంతికుమార్, స్కూల్ కరస్పాండెంట్ సిస్టర్ మేరీ థామస్, స్కూల్ అకాడమిక్ కోఆర్డినేటర్ వెంకటనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# మధ్యాహ్నభోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

దమ్మపేట, మార్చి 22 ప్రభాతవార్త:



మధ్యాహ్నభోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నభోజన కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు రూ.10వేలు వేతనాలు పెంచాలని దశల వారీగా అనేక ఆందోళనలు చేసినా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో వంట కార్మికుల ప్రస్తావనే తేలేదని అన్నారు. మధ్యాహ్నభోజన కార్మికులకు వంట పాత్రలు ఇవ్వాలని చేసిన ఆందోళనల ఫలితంగా వంటపాత్రలు మంజూరి అయ్యాయని ఇది సిఐటియు పోరాట ఫలితమేనని అన్నారు. కార్మికుల సమస్యలపై 24న ఇందిరాపార్క్‌వద్ద చేపట్టిన ధర్నా విజయవంతం చేయాలని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎంఇఓ కీసరి లక్ష్మికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆబోతు చెన్నకేశవులు, ఈశ్వరమ్మ, కుమారి, సుగుణ, మోరంపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయికి వ్యవసాయ కళాశాల విద్యార్థిని ఎంపిక

అశ్వారావుపేట అర్బన్, మార్చి 22 ప్రభాతవార్త:



మండల కేంద్రం అశ్వారావుపేటలో గల వ్యవసాయ కళాశాలకు చెందిన విద్యార్థినిని వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపిక కాబడింది. కళాశాలలో బిఎస్‌సి అగ్రికల్చర్ ద్వితియ సంవత్సరం చదువుతున్న కె లేఖన ఖమ్మంలో జరిగిన వికసిత్ భారత్ డిస్ట్రిక్ సెలక్షన్స్ 2025 పాల్గొని ప్రతిభ కనబర్చింది. కాగా లేఖనను విద్యార్థిని, విద్యార్థులు, కళాశాల అసోసియేట్ డీన్ హేమంత్ కుమార్ అభినందించారు. ఈ క్రమంలో డీన్ మాట్లాడుతూ విద్యార్థులు నేటి పోటీ ప్రపంచంలో విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడే వివిధ నైపుణ్యాలు ఖచ్చితంగా నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల జాతీయ సేవా పథకం విభాగం డాక్టర్ ఎం రామ్‌ప్రసాద్, టి శ్రావణ్ కుమార్‌లు పాల్గొన్నారు.

# పేటలో భగత్‌సింగ్ 94వ వర్ధంతి సభ

అశ్వారావుపేట రూరల్, మార్చి 22 ప్రభాతవార్త:

మండల కేంద్రం అశ్వారావుపేట మాస్‌లైన్ పార్టీ కార్యాలయంలో ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో భగత్‌సింగ్ 94వ వర్ధంతి సభ శనివారం నిర్వహించారు. కుంజ అర్జున్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో జిల్లా కార్యదర్శి కోర్స రామకృష్ణ మాట్లాడుతూ స్వతంత్ర్య సమరానికి, విప్లవాత్మక మార్పుకి ఒక శక్తివంతమైన చిహ్నాం భగత్‌సింగ్ అని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో భగత్‌సింగ్ ఆయన అనుచరులు సార్వభౌమాదికారం కోసం, లౌకికవాదం, సోషలిజం కోసం వారు పడ్డ తపన అనిర్వచనీయమని అన్నారు. భగత్‌సింగ్ నేటి నేటి యువతరానికి స్పూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్‌లైన్ పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్, కంగాల వెంకటేష్, వాసం చిన్నగోగయ్య, కొమరం పరమేష్, మడకం నవీన్, వేణు, వెంకటేష్, నారాయణ, విజయ్, సిసింద్రీ తదితరులు పాల్గొన్నారు.







# ట్రేడ్‌యూనియన్ నాయకుల అరెస్టులను ఖండించిన మాస్‌లైన్

దమ్మపేట, మార్చి 22 ప్రభాతవార్త:




ఐదు కనీస వేతనజీవోలను గెజిట్ చేయాలనిహైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాకు వెళ్ళకుండా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టియుసిఐ) నాయకులను అరెస్టులు చేయడాన్ని మాస్‌లైన్ జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము ఖండించారు. శనివారం స్థానిక మాస్‌లైన పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధర్నాకు వెళ్ళకుండా ఇల్లందులో జిల్లా కార్యదరి యాకుబ్ పాషావలిని, మణుగూరులో అధ్యక్షులు మధుసూధన్‌రెడ్డిని, కొత్తగూడెంలో సతీష్‌ను, పాల్వంచలో గోనెల రమేష్ తదితర నాయకులను ముందస్తుగా, అక్రమంగా అరెస్టు చేశారని అన్నారు. గత ప్రభుత్వం కనీస వేతనాలకు సంబంధించిన 5జీవోలను చేసి గెజిట్ చేయకుండా ఆపిందని ఆ జీవోలను వెంటనే ఈ ప్రభుత్వం గెజిట్‌రూపంలోకి ముద్రించాలని, కార్మికులను ఆదుకోవాలని అన్నారు. ఈ సమస్యలపై వెళ్తున్న నాయకులను అరెస్టుచేయడం అప్రజాస్వామికమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పండూరి వీరబాబు, రొక్కోల అనిల్ కుమార్, జగదీష్, గంగాధర నాగమణి, దాసరి సుజాత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలిగా మచ్చల పార్వతి

దమ్మపేట, మార్చి 22 ప్రభాతవార్త:



దమ్మపేట మండల మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా మచ్చల పార్వతి ఎన్నికయ్యారు. మహిళ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అయిన పార్వతి మండలంలో అత్యధికంగా కాంగ్రెస్ సభ్యత్వాలు చేసిన నేపథ్యంలో ఆమెను మండల మహిళ అధ్యక్షురాలిగా నియమించారు. ఈ మేరకు రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావు, జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్నల చేతల మీదుగా గాంధీభవన్‌లో పార్వతికి నియామకపత్రంను అందజేశారు. మండల అధ్యక్షురాలిగా ఎంపికైన ఆమెను మండల కాంగ్రెస్ నాయకులు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

పినపాక ప్రభాతవార్త:



మండల పరిధిలోని మల్లారం గ్రామానికి దాట్ల నర్సింహారావు అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న మాజీ వైస్ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంది సుబ్బారెడ్డి,కంది కోటిరెడ్డి బాధిత కుటుంబ సభ్యులను శనివారం కలిసి పరామర్శించి దశ దిన ఖర్మల నిమిత్తం 3000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమరం వెంకటేశ్వర్లు, డబ్బాకట్ల కృష్ణ,దాట్ల మోహన్ రావు,జిమిడి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పథకం అమలులో జాస్తిపల్లి పంచాయితీ ఆదర్శం

- లక్ష్యసాధనలో ముందంజ
- 100 రోజుల పని దినాలను పూర్తి చేసుకున్న 100 కుటుంబాలు
- ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద 360 కుటుంబాలు ఎంపిక
- నర్సరీ నీ పరిశీలించిన ఏపీవో అద్దంకి శ్రీ రాణి, ఈసీ దామాల వెంకటేశ్వర్లు



కామేపల్లి, మార్చి 22 ప్రభాతవార్త:

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు, లక్ష్యసాధనలో కామేపల్లి మండలం జాస్తిపల్లి పంచాయ తీ ఆదర్శంగా నిలిచింది. 2024 25 ఆర్థిక సంవత్సరం లో సుమారు 2 కోట్ల ఉపాధి పనులు,కోటి 36 లక్షల సిసి రోడ్లు,100 రోజులు పని దినాలను100 కుటుంబాలు పూర్తి చేసి అగ్రభాగాన నిలిచారు.ఈ సందర్భంగా జిల్లా అధికారులు, ఎంపీడీవో జి.రవీందర్, ఏపీఓ అద్దంకి శ్రీ రాణి, ఈసీ దామాల వెంకటేశ్వ ర్లు, టి ఏ అజ్మీర భాస్కర్ నాయక్ పథకం అమలు,లక్ష్ సాధనలో జిల్లాలోనే ముందు భాగంలో జాస్తిపల్లి నిలవడం గర్వకారణం అన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ బత్తుల రాంబాబు, సీనియర్ మేట్ రాయల వీరన్న, గ్రామ పెద్దలు, ఉపాధి బంధువులు సమిష్టిగా కృషి ద్వారా ప్రగతిని ఇక్కడ సాధించడం జరిగిందని అన్నారు. వారి కృషి, పట్టుదలను ప్రశంసించారు. కాగా శనివారం ఏపీఓ అద్దంకి శ్రీరాణి, ఈసీ దామాల వెంకటేశ్వర్లు స్థానిక నర్సరీ ని పరిశీలించారు.ఈ సందర్భంగా వారు పలు సలహాలు,సూచనలు ఈజి ఎస్ సిబ్బందికి చేశారు. వంద రోజుల పని దినాలకు దగ్గరలో ఉన్న వారిని ఈ సందర్భంగా చైతన్యపరిచారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో సుమారు 360 కుటుంబాలు జాస్తిపల్లి గ్రామంలో ఎంపిక కావడం జరిగింది.




కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## శాగం క్రిష్టారెడ్డికి నివాళులర్పించిన నున్నా

కొణిజర్ల మార్చి22 ప్రభాతవార్త:



మండల పరిధిలోని సీద్దిక్ నగర్ గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు గోపవరం సొసైటీ ఉపాధ్యక్షుడు రైతు సంఘం మండల కమిటీ సభ్యుడు శాగం క్రిష్టారెడ్డి శనివారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు క్రిష్టారెడ్డి భౌతికదేహంపై పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. రాజకీయలకతీతంగా పలు పార్టీల నాయకులు ఆయన భౌతికదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.క్రిష్టారెడ్డి జీవితం అంతా అణగారిన వర్గాలు పేద మధ్యతరగతి ప్రజల కోసం అంకితం చేశారని నున్నా ఆయనను కొనియాడారు.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈకార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం బొంతు రాంబాబు జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి క్రిష్ణ సుంకర సుధాకర్ మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు వైరా డివిజన్ నాయకులు దొడ్డవనేని క్రిష్ణార్జున్ రావు బోయినపల్లి శ్రీనివాస్ రావు మండల కమిటీ సభ్యులు యరమాల మాధవరెడ్డి షేక్ అఫ్జల్ మిద్దె రామారావు కాటయ్య వైరా టౌన్ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు గోపవరం సొసైటీ డైరెక్టర్ సంక్రాంతి నర్సయ్య మాజీ సీఈఓ తాటిపల్లి వీరభద్రం కట్టా రాంబాబు రాజశేఖర్ రెడ్డి అజయ్ పురుషోత్తం నర్సయ్య ప్రముఖ న్యాయవాది ఐలూ జిల్లా నాయకులు మండవు శ్రీనివాస్ రావు కార్తిక్ విద్యాలయం కరస్పాండెంట్ మాధవరెడ్డి తదితరులు నివాళులు అర్పించారు.

## ఎమ్మెల్యే కోరం కనకయ్య కామేపల్లి పర్యటనను విజయవంతం చేయండి

- మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి

కామేపల్లి, మార్చి 22 ప్రభాతవార్త :



కామేపల్లి మండలంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదివారం పర్యటిస్తారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారె డ్డి శనివారం తెలిపారు. పాతలింగాల గ్రామంలో ఉదయం 9 గంటలకు నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం కు శంకుస్థాపన, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్మించిన సైన్స్ ల్యాబ్ భవనం ను ప్రారంభిస్తారని తెలిపారు. రామకృష్ణాపురం గ్రామంలో 10 గంటలకు గ్రామపంచాయతీ భవనం ను ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం కామేపల్లి ఎంపీడీవో కార్యాల యం ఎదుట కమ్యూనిటీ టాయిలెట్ బ్లాక్ కు శంకుస్థాపన చేస్తారని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి అతిథిగా పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువజన నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## క్వారీ నీళ్లు చెరువుకు మళ్లించాలని ఎమ్మెల్యేకు వినతి

కారేపల్లి మార్చి 22 ప్రభాతవార్త :



సింగరేణి మండలం మాదారం డోలమైట్ మైన్ వారికి సంబంధించి నీరును మంగళ్ తండా పంచాయతీ భోగం దాని చెరువు కు మళ్లించాలని కోరుతూ శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ మంగళ్ తండా పంచాయతీ మాజీ సర్పంచ్ పిల్లల మర్రి వీరన్న గ్రామస్తులు వైరా శాసనసభ్యులు మాలోత్ రామదాసు నాయక్ ను హైదరాబాదులో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ విషయాన్ని మైన్స్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చూస్తానని ఎమ్మెల్యే రైతులకు హామీ ఇచ్చారు. ఈ విషయమై మాజీ సర్పంచ్ వీరన్న మాట్లాడుతూ చెరువు ఆయకట్టు కింద 50 ఎకరాలకు పైగా గిరిజన రైతులు సాగు చేసుకుంటున్నారు అన్నారు అయితే. పంట చివరి దశలో నీరు లేక తీవ్రంగా నష్టపోతున్నామని తెలిపారు. మాదారం డోలమైట్ క్వారీ నీరు చెరువుకు మళ్ళిస్తే మాదారం కొత్త తండా గుంపెల్లగూడ గ్రామాల రైతులకు మీరు అందుబాటులో ఉంటుందని అన్నారు. వర్షాధార చెరువు కావడంతో కొద్ది రోజులకే చెరువులో నీళ్లు అడుగంటుతున్నాయన్నారు మా సమస్యను ఎమ్మెల్యే విన్నారని మైన్స్ అధికారుల తో మాట్లాడతానని చెప్పినట్లు పేర్కొన్నారు.

## భగత్ సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకొని యువత పోరాడాలి

- ఎన్‌వి రాకేష్, అశోక్

కామేపల్లి, మార్చి 22 ప్రభాతవార్త :



దేశం కోసం ఉరి కంబం ఎక్కిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 94వ, వర్ధంతి సభలను విస్తృతంగా జరపాలని పి.వై.ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ న్ . వి రాకేష్,పి.డి.ఎస్.యు జిల్లా బాధ్యులు అశోక్ పిలుపునిచ్చారు.భగత్ సింగ్ వర్ధంతి సభలకు సంబంధించిన ప్రచార పోస్టర్ లను కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో శనివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి వారు నివాళి అర్పించారు.అనంతరం మాట్లాడుతూ దేశం కోసం తమ ప్రాణాలను చిరుప్రాయం అర్పించిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల త్యాగాన్ని యువత స్ఫూర్తిగా తీసుకుని పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు, పి వై ఎల్ నాయకులు నరేష్, నవీన్, ప్రమోద్, రమేష్, సాయి,ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి జాగ్రత్తలపై డాక్టర్ లలిత అవగాహన

సత్తుపల్లి మార్చి 22 ప్రభాతవార్త :



వేసవి ఉష్ణోగ్రతలు రోజు రోజుకు తీవ్ర రూపం చూపిస్తున్న దృష్ట్యా సింగరేణి ఉద్యోగులు కార్మికులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కొత్తగూడెం సింగరేణి ఏరియా మెయిన్ ఆస్పటల్ వైద్యాధికారిని డాక్టర్ లలిత శనివారం అవగాహన కల్పించారు. కొత్తగూడెం సింగరేణి జనరల్ మేనేజర్ జీఎం సాలెం రాజు ఆదేశాల మేరకు కిష్టారం ఓపెన్ కాస్ట్ గని లో ఉద్యోగులు కేఎల్పి కాంట్రాక్టు ఉద్యోగుల కు వేసవిలోతీసుకోవలసిన జాగ్రత్తలు ఈ కాలంలో వచ్చు అనారోగ్యాలు తదితర వాటిపై డాక్టర్ లలిత సదస్సులో వివరించడం జరిగింది. వేసవి సీజన్లో తరుచూ నీళ్లు తాగుతూ వెంట మంచినీరు ఉండేలా చూసుకోవాలని డాక్టర్ లలిత ఉద్యోగులను కార్మికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి ఎంవీ నరసింహారావు మేనేజర్ బుడగం రామకృష్ణ భరణి ఐఎన్టీయూసీ శ్రీనివాస్ వెల్ఫేర్ అధికారి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ వర్ధంతి వారోత్సవాలను జయప్రదం చేయండి

- పివైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ

కామేపల్లి, మార్చి 22 ప్రభాతవార్త:

భారత దేశ స్వేచ్ఛ, స్వాతంత్రం కోసం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి ఉరికొయ్యలను ముద్దాడిన విప్లవ వీరుడు భగత్ సింగ్ 94వ,వర్ధంతి వారోత్స వాలను ఈనెల 23 నుండి 30 వరకు జరపాలని పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి కోలా లక్ష్మీనారాయ ణ పిలుపునిచ్చారు.కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో శనివారం ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు.వర్ధంతి వారోత్స వాలను గ్రామ గ్రామాన జరపాలని,భగత్ సింగ్ అందించిన వారసత్వంలో దేశ రక్షణకై పాటుపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పివైఎల్ కామేపల్లి మండల కార్యదర్శి కోలా దర్గయ్య,నాయకులు ప్రసాద్, కాసిం, శ్రీను, లాల్సా, జాని, బిక్షం,నాగులు మీరా తదితరులు పాల్గొన్నారు.



# జేవిఆర్ఓసి అడిషనల్ మేనేజర్ " గౌతమ్ " బదిలీ..

**- సన్మానించిన ఐఎన్టీయూసీ బ్రాంచ్ సెక్రటరీ క్రాంతికుమార్**

సత్తుపల్లి మార్చి 22 ప్రభాతవార్త :



సత్తుపల్లి లోని జె.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో విధులు నిర్వహిస్తున్న అడిషనల్ మేనేజర్ గౌతమ్ రాజేష్ రెడ్డి బదిలీ అయ్యారు. బదిలీపై బెల్లంపల్లి ఏరియాకు వెళుతున్న సందర్భంగా కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షులు రజాక్ ఆదేశాల మేరకు జే.వి.ఆర్ ఓసి ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో తీగల క్రాంతి కుమార్ బ్రాంచ్ సెక్రటరీ ముఖ్యఅతిథిగా పాల్గొని పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందన జ్ఞాపకను అందజేశారు. అనంతరం తీగల క్రాంతి కుమార్ మాట్లాడుతూ గౌతమ్ రాజేష్ రెడ్డి సుమారు ఏడు సంవత్సరాలు జే.వి.ఆర్ ఓసి లో ఉద్యోగులతో కలిసి సంస్థ అభ్యున్నతికి , ఉత్పత్తి సాధనలో కీలకపాత్ర పోషించారు అని తెలియజేశారు. రిలే ఏ షిఫ్ట్ ఇంచార్జిగా సుమారు ఐదు సంవత్సరాలు , రిలే సి షిఫ్ట్ ఇన్చార్జిగా ఒక సంవత్సరం ఉద్యోగులతో కలిసిమెలిసి , వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ రక్షణతో కూడిన ఉత్పత్తిని జే.వి.ఆర్ ఓసిపి లో ఐదు సంవత్సరాలు షిఫ్ట్ ఉత్పత్తి సాధన ప్రథమ స్థానంలో నిలుపుటలో క్రియాశీలక పాత్ర పోషించారు అని తెలియజేశారు. ఉద్యోగుల మనసులో తనదైన మార్క్ సాధించుకున్నారు అని తెలియజేశారు. వజ్ర సంకల్పం క్రమశిక్షణ , పట్టుదల ద్వారా కష్టించి పనిచేస్తే ఎలాంటి కఠినమైన లక్ష్యాలనైనా సునాయసంగా సాధించవచ్చు అని నిరూపించిన అధికారి గౌతమ్ రాజేష్ రెడ్డి అని ఈ సందర్భంగా క్రాంతి కుమార్ తెలిపారు. పనుల పట్ల నిబద్ధత , అంకితభావం ఓర్పు , నేర్పు , క్రమశిక్షణ , నిజాయితీ ఆయనలో ఉన్న సద్గుణాలు అని తెలిపారు. భవిష్యత్తు కాలంలో మరింత ఉన్నతమైన పదోన్నతులు అధిరోహించి సంస్థ ప్రగతికి , కార్మిక సంక్షేమానికి చేయూత అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ నాయకులు ప్రసన్న , కాసర్ల సమ్మయ్య , చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సుదర్శన్ , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , ఐ వి రెడ్డి , సురేష్ , కమిటీ నాయకులు పొట్టి కిరణ్ , రషీద్ , రమేష్ , మురళి , నరేందర్ , కట్ల వెంకటేశ్వర్లు , రాం ప్రసాద్ , రామ్ సింగ్ , కోటేశ్వరరావు , రుక్మన్ రావు , యాకూబ్ , తిరుపతి ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# సిడిసి షుగర్ ఫ్యాక్టరీ చైర్మన్‌ను పరామర్శించిన మట్టా దయానంద్

కల్లూరు, మార్చి 22, ప్రభాతవార్త :



కల్లూరు మండలం, తెలగవరం గ్రామంలో సిడిసి షుగర్ ఫ్యాక్టరీ చైర్మన్ కస్తాల నరేంద్ర ముక్కు సర్జరీ చేయించుకోగా శనివారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, ఆళ్లకుంట నరసింహారావు, తోటకూరి శేషగిరి, సచిన్ బాబు, పాలకొండ నరసింహారావు, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్, ప్రసాద్, శివ సాయి కుమార్, పెద్దబోయిన శ్రీనివాసరావు, కల్లూరు మండల, పట్టణం, తెలగవరం గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాజేష్ రెడ్డిని సన్మానించిన ఏఐటీయూసీ

సత్తుపల్లి మార్చి 22 ప్రభాతవార్త:



ఏఐటీయూసీ సింగరేణి కాలర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అడిషనల్ మేనేజర్ గౌతమ్ రాజేష్ రెడ్డిని శనివారం ఘనంగా సన్మానించడం జరిగినది. గౌతమ్ రాజశేఖర్ రెడ్డి గత ఎనిమిది సంవత్సరాల నుండి సత్తుపల్లి జేవిఆర్ఓసిలో విధులు నిర్వహించి బెల్లంపల్లి డివిజన్ కైరిగూడకు బదిలీపై వెళుతున్న సందర్భంగా ఏఐటియుసి నాయకులు, కార్మికులు అంతా పాల్గొని ఘనంగా సన్మానించారు. విధి నిర్వహణలో భాగంగా కార్మికులతో మమేకమై అందరితో కలుపుగోలుగా ఉంటూ అధిక ఉత్పత్తికి ఎంతగానో కృషి చేశారు ఇలాంటి గౌతం రాజేష్ రెడ్డి ఇక్కడ నుండి బదిలీపై వెళ్లడం చాలా బాధాకరమైన విషయమని ఏఐటీయూసీ నాయకులు కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దారా భీమయ్య, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి సూర్యప్రకాశరావు, పిట్ కార్యదర్శి జి నరసింహారావు, వి వీరభద్రు, బి శ్రీనివాసరావు, సుధాకర్, నరేందర్, ఉపేంద్ర చారి, విజయ భాస్కర్, మురళీధర్ రెడ్డి, రాంబాబు, లింగయ్య,, జహంగీర్, అఫ్జల్, భాస్కర్ లాల్, పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సమస్యలు పరిష్కరించండి..

**- పిఓ కి వినతి పత్రం ఇచ్చిన బ్రాంచ్ కార్యదర్శి క్రాంతి కుమార్..**



**సత్తుపల్లి మార్చి 22 ప్రభాతవార్త :**

సత్తుపల్లి జలగం వెంగళరావు ఉపరతల గనినందుఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశానుసారం ఐఎన్టిసి ఫిట్ సెక్రెటరీ రామారావు ఆధ్వర్యంలో శనివారం జేవిఆర్ఓసిలో డిప్టేషన్ పై డ్యూటీ చేస్తున్న కార్మికులకు స్పెషల్ ఇంసెంటు ఇవ్వవలసిందిగా మరియు ఐ ఈ డి నాన్స్ ప్రకారం కార్మికులను ఏర్పాటు చేయాలని మరియు క్లారికల్ స్టాప్ కొరతను అధికమించాలని ఉన్న క్లర్కులపై పని భారం బాగా పడుతుంది కావున కొత్త వారిని నియమించాలని జేవిఆర్ఓసి పిఓ ఎన్వి ఆర్ ప్రహ్లాద్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. దీనిపై సానుకూలంగా స్పందించి పై వారికి పంపిస్తానని పిఓ చెప్పడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ కాసర్ల సమ్మయ్య, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కోటేశ్వరరావు, పొట్టి కిరణ్, మురళి, రషీద్, రామ్ సింగ్, బాలకృష్ణ, సురేష్, కట్ల వెంకటేశ్వర్లు, ఐ.రమేష్, ప్రసన్న, మహేష్, రామచందర్, ఐవి రెడ్డి, నరేందర్, శ్రీను, రాంప్రసాద్, ఖలీల్, కోటేశ్వరరావు, యూసుఫ్, కొండేటి, షడ్రక్ బాబు, కార్యకర్తలు, ఉద్యోగస్తులు పాల్గొనడం జరిగింది.




# శాలివాహనుడి స్ఫూర్తితో కుమ్మరులు రాజ్యాధికారం చేపట్టాలి...

**- రాష్ట్ర శాఖ అధ్యక్షులు నేదునూరి**



సత్తుపల్లి మార్చి 22 ప్రభాతవార్త :

తెలంగాణ కుమ్మర శాలివాహన ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ట్యాంక్బండ్ వద్ద శనివారం శాలివాహనుడు జయంతి వేడుకలు టికే సేవా అధ్యక్షులు డాక్టర్ రవి శంకర్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ కుమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నేదునూరి కనకయ్య హాజరై ప్రసంగించారు. శాలివాహనుడు కుమ్మరుల ముద్దు బిడ్డని ఖచారిత్రక పురుషుడని , భారతదేశంను పాలించిన రాజులలో గొప్పవాడని ఈ వీరుని పేరున శాలివాహన శకం ప్రారంభమైందని , విదేశీ రాజుల గుండెల్లో నిద్రపోయిన సింహ స్వప్నమని బహుజనులకు స్ఫూర్తి ప్రదాత విక్రమార్కున్ని జయించిన వీరుడు కుమ్మరులు,బహుజనులు శాలివాహనుడిని స్ఫూర్తిగా తీసుకుని రాజ్యాధికారం చేపట్టాలని తెలంగాణ కుమ్మర సంఘం 880/2014 రాష్ట్ర శాఖ అధ్యక్షులు, తెలంగాణ ఎకనామిక్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు, నేదునూరి కనకయ్య పిలుపునిచ్చారు. తెలంగాణ కుమ్మర సంఘం,880/2014 రాష్ట్ర శాఖ తెలంగాణ కుమ్మర బోనాల ఉత్సవ సమితి ఖరాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖకొల్లూరి అనిల్ కుమార్ మాట్లాడుతూ కుమ్మర కులంలో జన్మించిన శాలివాహనుడు రాజ్యం ఏల్నడ ఆదర్శనీయమని కుమ్మర యువత శాలివాహనుని పరాక్రమాన్ని పునికిపుచ్చు కొని కుమ్మర కుల సామాజిక ఆర్థిక వికాసానికి కృషి చేయాలన్నారు. శాతవాహనులే శాలివాహనులని దక్షిణభారతదేశం పాలించడంతోపాటు ఉజ్జయినినీ రాజదానిగా చేసుకునీ ఉత్తర భారతదేశంను పాలించిన విక్రమార్కున్ని ఓడించగా భారతదేశం అంతా శాలివాహనుడి ఏలుబడి లోనికివచ్చిందన్నారు.శాతవాహనులు కోటిలింగాలను, ప్రతిష్ఠానపురంను,ధాన్యకటకంలను రాజదానులుగా చేసుకుని 400 సంఖ"రాలకు పైగా 32 మంది రాజులు పాలించారు. వీరిలో హాలుడు,గౌతమిపుత్ర శాతకర్ణి, పులోమావి, యజ్ఞశ్రీ శాతకర్ణి ముఖ్యులనీ, స్త్రీల అభివృద్ధికి సంక్షేమానికి అత్యంతగౌరవం ఇచ్చారనీకుమ్మర్లు రాజకీయంగా ఎదుగలన్నారు. పలువురు వక్తలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాలివాహన జయంతినిఅధికారికంగా నిర్వహించాలని కోరారు . కుమ్మర సంఘాల నాయకులు మాట్లాడుతూ కుమ్మరులు ఐక్యం కావాలని ఐక్యతతో బలం పుంజుకుని చైతన్యమై శాలివాహనుడిని ఆదర్శంగా తీసుకొని ఆత్మగౌరవంతో హక్కుల రక్షణకు ముందుకు సాగాలన్నారు. కుమ్మర సామాజిక వర్గానికి చెందిన మహాపురుషులుఖ శాస్త్రవేత్తలుఖ రచయితల వర్ధంతులు ఖఖజయంతుల నిర్వహణలో బి ఖసి వర్గాలను బహుజనులు భాగస్వాములు చెయ్యటానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. శాలివాహన జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని కోరుతూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.సమావేశంలో తెలంగాణ కుమ్మర సంఘం రాష్ట్ర నాయకులు ఖఎం ఖశివానంధ్ఖ తెలంగాణ కుమ్మర్ల గోల్కొండ బోనాల ఉత్సవ సమితి కోశాధికారి ఖదామ సత్యనారాయణఖ దుడుకు వేళాద్రిఖ టి ఖకె ఖసేవా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఖఎం అజయ్ కుమార్ఖ చంద్రకాంత్ యాకయ్య తదితరులు హాజరయ్యారు.

# అమరవీరుల స్ఫూర్తితో యుద్ధభేరీ మ్రోగించండి

*నేలకొండపల్లి, మార్చి 22 ప్రభాతవార్త:*
అమరవీరులు గుడవర్తి రామయ్య, పాపినేని వెంకటనారాయణల స్ఫూర్తితో సిపిఎం శ్రేణులు ప్రజా సమస్యల పై యుద్ధభేరి మ్రోగించాలని సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పిలుపు నిచ్చారు. శుక్రవారం రాత్రి అనాసాగరం గ్రామంకు చెందిన సిపిఎం నాయకులు అమరవీరులు స్వర్గీయ గుడవర్తి రామయ్య, పాపినేని వెంకటనారాయణల 51వ వర్ధంతిని ఆగ్రామ సిపిఎంశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత గ్రామ వీధులలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు డప్పు వాయిద్యాలు, నినాధాలుతో అమరవీరుల స్థూపం వరకు క్రొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే, స్వాతం త్రోద్యమ యువకిశోరాలు భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్‌ల 94వ వర్ధంతిని పురస్కరించుకుని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సిపిఎం పార్టీ మండల



నాయకుడు ఎడ్ల తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ మాట్లాడుతూ ఆనాడు అనాసాగరం గ్రామంలో సిపిఎం పార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేని కాంగ్రేస్ గుండాలు సిపిఎం నాయకులైన గుడవర్తి రామయ్య, పాపినేని వెంకటనారాయణలను పథకం ప్రకారం మాటు వేసి అత్యంత ధారుణంగా హత్య చేసారని ఆయన చెప్పారు. భౌతికంగా వారిని పార్టీకి, ప్రజలకు దూరం చేసినా వారి ఆశయాలను అంతం చేయలేరని ఆయన చెప్పారు. రానున్న రోజులలో అనాసాగరం గ్రామంలో ఎర్రజండాకు మరింత వన్నె తెచ్చే విధంగా సిపిఎం పార్టీ కార్యకర్తలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన చెప్పారు. అమరవీరుల ఆశయాల సాధనకోసం కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను సంపూర్ణంగా అమలు చేయాలని కోరుతూ ఈ నెల 25వ తేదీన స్ధానిక మండల తహసీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరుగన్ను ధర్నా ఆంధోళనలో ప్రజలు, సిపిఎం శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు, ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు లక్ష్మీనారాయణ, వేముల సదానంద్, మండల సిపిఎం నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, మారుతి కొండలరావు, దండా సూర్యనారాయణ, శీలం అప్పారావు, అనాసాగరం గ్రామ సిపిఎంశాఖ కార్యదర్శులు నున్నా మధుసూదన్, బొడ్డు మధు, తుమ్మలపల్లి వెంకటనరసయ్య, పాపినేని వెంకటేశ్వర్లు, బొడ్డు బాబు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్య కళ్యాణానికి రండి ..!





*భద్రాచలం, ప్రభాతవార్త :*
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ



నెల 6,7వ తేదీలలో జరగనున్న శ్రీరామ నవమి (శ్రీసీతారాముల కళ్యాణం), రామ య్య మహాపట్టాభిషేకం కార్యక్రమా నికి రావాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమా ర్క, రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సి పల్ సెక్ర టరి శైలజ రామయ్యార్, ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావులతో కలిసి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి, అర్చక సిబ్బంది ఆహ్వాన పత్రాన్ని అసెంబ్లీ లాబీలో అందజేశారు. వేదపండితులు శ్రీస్వామి వారిశాలువాతో ఉపముఖ్యమంత్రి, మంత్రులను, సత్కరించి వేదాశీర్వచనం అందజేశారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన స్థానాచార్యులు కే.ఈ.స్థలశాయి, ప్రధానార్చకులు అమరవాది విజయరాఘవన్, వేదపండి తులు ఎస్పీజీ కృష్ణమాచార్య,లింగాల ప్రసాద్, అర్చకుడు అమరవాది కిషోరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి, పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ
## ఎదులాపురం కమిషనర్ ఆళ్ల

*ఖమ్మం రూరల్ మార్చి 22 (ప్రభాతవార్త) :*



ఏదులాపురం మున్సిపాలిటీలో గల సమస్యలను గుర్తించి త్వరగ తిన పరిష్కరిస్తా మని శనివారం ఏదులాపురం మున్సిపాలిటి కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పెద్ద తండలోని ఎదులాపురం మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏదులాపురం మున్సి పాలిటీలో విలీనమైన 12 పంచాయతీల్లో ఎండాకాలం నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎక్కడ పైపులు లీకైన వెంటనే పేరు చేస్తామన్నారు. పారిశుద్ధం ఇబ్బందులు లేకుండా మున్సిపాలిటీ ప్రతి గ్రామంలో పారిశుధ్యం వర్కర్లతో మురుగు కాలవలో చెత్తను ఎప్పటికప్పుడు తొలగిస్తామన్నారు. తొలగించిన చెత్తను డంపింగ్ యార్డ్స్ కు తరలిస్తా మన్నారు. దోమల దోమల వ్యాప్తి నివారణకు తగిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల ఇండ్ల స్థలాల రెగ్యులైజేషన్ కోసం 13000 వేల అప్లికేషన్లు వచ్చా యన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిందితుడిపై కేసు నమోదు

*తల్లాడ, మార్చి 22, ప్రభాతవార్త*
ఓ మహిళను బెదిరించి, హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిని తల్లాడ ఎస్సై కొండలరావు శనివారం అరెస్ట్‌చేసి రిమాండ్‌కు పంపారు. వివరాల్లోకి వెళితే.. తల్లాడకు చెందిన మంగతాయిని బిల్లుపాడుకి చెందిన గుంజి గురవయ్య బెదిరించి, హత్యాయత్నానికి పాల్పడినట్లు కేసు నమోదు కాగా, పోలీసలకు రిమాండ్‌కు తరలించారు.

# 121 కిలోల గంజాయి పట్టివేత

*బూర్గంపహాడ్, మార్చి 23,ప్రభాతవార్త:*
మండల శివారులోని సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్ద బూర్గంపాడు ఎస్ఐ రాజేష్ వాహన తనిఖీలు చేస్తుండగా 121 కిలోల గంజాయి పట్టుబడినట్లు డి.ఎస్.పి సతీష్ కుమార్ తెలిపారు. బూర్గంపాడు పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ శనివారం 11.30 గంటల సమయంలో ఎస్సై రాజేష్ సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేస్తుండగా సమ్మక్క, సారలమ్మ గద్దెలా ప్రాంతంలో అనుమానాస్పందంగా కనిపించడంతో తనిఖీ చేయగా గంజాయితో సారపాక కు చెందిన కారుడ్రైవర్ వాంకుడోతు సాయికుమార్, ఏపీ లోని (ఏఎస్సార్) జిల్లా కూనవరం మండలం పోలిపాక గ్రామానికి చెందిన వంశీలు పట్టుబడ్డారు. వారిని పట్టుకుని విచారించగా పాత గంజాయి కేసులో ఉన్న ఎస్ కె. మున్వర్, రమేష్, కత్వాల సురేష్, జగదీష్, స్వరూప్ లు గంజాయి వ్యాపారం చేయాలని భావించి సాయి కుమార్ బాబాయి వాంకుడోతు సురేష్ తో కలిసి భద్రాచలంలో కారును అద్దెకు తీసుకుని పోలిపాక వెళ్లి అక్కడ గంజాయిని ఇల్లెందు క్రాస్ రోడ్డు వద్ద ఇచ్చేలా ఒప్పందం కుదుర్చుకున్నారు అని తెలిపారు. మోటుకు వెళ్లి కలిమిలి వద్ద 55 ప్యాకెట్ల 121.140 కిలోల గంజాయిని కారులో పోలిపాక వచ్చి సాయికుమార్ వాళ్లను అక్కడ దింపి కారులో కుక్కునూరు మండలం వింజరంకు వచ్చి ఉండగా మిగిలిన వాళ్ల పడవల



సహాయంతో గోదావరి దాటి వచ్చి ఆ గంజాయిని కారులో పెట్టుకుని సాయికుమార్, వంశీలు వస్తుండగా వాహన తనిఖీల్లో కారుతో సహా పట్టుబడినట్లు ఆయన వెల్లడించారు. కారును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. మిగిలిన వారు పరారైనట్లు ఆయన తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.60.57లక్షలు ఉంటుందని తెలిపారు. విలేకరుల సమావేశంలో పాల్వంచ సీఐ సతీష్, ఎస్సై రాజేష్ తో పాటు సీసీఎస్ ఎస్సైలు ఆ ప్రవీణ్ కుమార్, రామారావు, ట్రైనీ ఎస్సై దేవసింగ్గు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## 25న జరుగనున్న ధర్నాను జయప్రదం చేయండి

*నేలకొండపల్లి, మార్చి 22 ప్రభాతవార్త:*



ప్రజా సమస్యలను పరిష్కరించాలని, రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను సంపూర్ణంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీన నేలకొండపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం ముందు చేపట్టనున్న ధర్నాను జయప్రదం చేయాలని నేలకొండపల్లి మాజీ ఎంపిపి, సిపిఎం డివిజన్ నాయకుడు రచ్చ నర్సింహారావు పిలుపు నిచ్చారు. శనివారం రాజేశ్వరపురం గ్రామం నందు ఆగ్రామ సిపిఎంశాఖ జనరల్‌బాడీ సమావేశం జరిగింది. తొలుత స్వాతంత్రోద్యమ వీరులు భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్‌ల చిత్రపటాలకు ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం నాయకులు రాసాల కనకయ్య, నవీన్, యలమద్ది లెనిన్, బొడ్డు మధు, భాస్కరరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వరి రైతులు అప్రమత్తంగా ఉండాలి..

*కూసుమంచి, మార్చి 22 (ప్రభాతవార్త) :*



వరి సాగుచేస్తున్న రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి అన్నారు. శనివారం లోక్యతండా లో వరిపొలాలను ఆమె రైతులతో కలిసి పరిశీలించారు. వరిలో కంకినల్లి ఆశించినట్లు గమనించడం జరిగిందని రైతులు అప్రమత్తమై నివారణకు స్పైరోమిసిఫెన్ 1మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. కొన్ని పొలాలలో అక్కడక్కడ మానిపండు తెగులు కూడా ఆశించినట్లు గమనించడం జరిగిందని అందుకు ప్రోపికొనజోల్ 1 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. వరిలో కాండం తొలిచే పురుగును కూడా గమనించడం జరిగిందని రైతులు సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టి పంటను కాపాడుకోవాలని కోరారు. కాండం తొలిచే పురుగు నారు మడి నుండి ఈనే దశ వరకు ఎప్పుడైనా ఆశించే అవకాశం ఉంటుందనీ నారు మడిలో ఆశిస్తే మొక్కలు, పిలక దశలో ఆశిస్తే మొవ్వులు ఎండి చనిపోతాయనీఅంకురం నుండి చిరుపొట్ట దశలో ఆశిస్తే, ఈనే దశలో గింజలకు పోషక పదార్థాలు అందక, గింజలన్నీ తాలు గింజలుగా మారి తెల్ల కంకులు ఏర్పడతాయని తెలిపారు. వ్యాప్తిని బట్టి, సస్యరక్షణ మందులైన క్వినాల్ ఫాస్ 2 మి.లీ లేదా ప్రొఫెనోఫాస్ 2 మి.లీ లేదా ఎసిఫేట్ 75 ఎస్.పి 1.5 గ్రా. లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 18.5 ఎస్.సి 0.3 మి.లీ లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్.పి 2 గ్రా. లేదా టెట్రానిలిప్రోల్ 0.5 మి.లీ లీటరు నీటికి కలిపి మందులను మారుస్తూ పిచికారీ చేయాలని సూచించారు. అదేవిధంగా వరికోతలు మొదలైన నేపథ్యంలో కోతల విషయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించడం జరిగింది. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా మారెళ్ళ జన్మదిన వేడుకలు

*తల్లాడ, మార్చి 22, ప్రభాతవార్త*



మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామ మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత – మల్లిఖార్జునరావు దంపతుల తనయుడు మారెళ్ళ శ్రీరామకృష్ణ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి జోసెఫ్, ఎల్లంకి వెంకటయ్య, మారెళ్ళ వెంకటయ్య, కోటేశ్వరరావు, బొంతు వేణు, రాకేష్, పంచాయితీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# యువత నైపుణ్యాలను పెంచేందుకు స్కిల్ హబ్

## యువతకు శిక్షణతో పాటు ఉపాధి అందించేలా కృషి స్కిల్ హబ్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్




ఖమ్మం, మార్చి 22, ప్రభాత వార్త :జిల్లాలోని యువత నైపుణ్యతను పెంచేందుకు స్కిల్ హబ్ ఉపయోగపడు తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రేవతి సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన స్కిల్ హబ్ ను ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, స్కిల్ హబ్ లో అందించాల్సిన శిక్షణకు విద్యార్థులు, యువత ఎంపిక , మార్గదర్శకాలను నిర్దేశించడం కోసం కమిటీ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పదవ తరగతి, ఇంటర్ తర్వాత ఆసక్తి చూపే పిల్లలకు ఆంగ్లంలో మాట్లాడటం, కోడింగ్ లో బేసిక్స్ నేర్పించేందుకు వీలుగా స్కిల్ హబ్ లో కోడింగ్ ల్యాబ్, ఇంగ్లీష్ లెర్నింగ్ యాప్ లను ఏర్పాటు చేశామని అన్నారు. క్లాస్ 4 ఉద్యోగులు, పారిశుద్ధ కార్మికుల పిల్లలకు ఉచితంగా కోర్సులు శిక్షణ అందించడం జరుగుతుందని, ప్రతి విద్యార్థిపై 6 నుంచి 8 వేల వరకు ఖర్చు చేయడం జరుగుతుందని అన్నారు. కోర్సులలో శిక్షణ అందించడంతో పాటు సంబంధిత యువతకు ఉపాధి లభించేలా కూడా మన వంతు సహాయం అందిస్తామని అన్నారు. స్కిల్ హబ్ ను పూర్తి స్థాయిలో వినియోగించుకొనే విధంగా చూడాలని అన్నారు. స్కిల్ హబ్ లో శిక్షణ అందించడంతో పాటు ఉపాధి అవకాశాలు కూడా అందించగలిగితే విద్యార్థులకు మరింతగా ఉపయోగ పడుతుందని, ఆ దిశగా కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. సమ్మర్ హాలీడేస్ సందర్భంగా పిల్లలకు కూడా శిక్షణ అందించేందుకు గల అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. కోడింగ్, ట్యాలీ, పైథాన్, మైక్రోసాఫ్ట్ , ఆంగ్ల భాష, కమ్యూనికేషన్ స్కిల్స్ లలో శిక్షణ అందిస్తూ విద్యార్థులకు సర్టిఫికేషన్ అందే దిశగా కోర్సుల రూపకల్పన జరగాలని అన్నారు. స్కిల్ సబ్ లో మంచి నైపుణ్యం గల సిబ్బందిని నియమించాలని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జెడ్పీ సిఇఒ దీక్షా రైనా, కార్పొరేటర్ గోళ్ల చంద్రకళ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వెట్టిచాకిరి కార్మికుల పొట్ట కొడుతున్న కాంట్రాక్టర్

## నెలలు తరబడి జీతాలు రాక కొర్రి, పి ఎఫ్ పేరుతో... లక్షల స్వాహా!

### ఆందోళనకు సిద్ధమవుతున్న కార్మికులు..

. సత్తుపల్లి మార్చ్ 22 ప్రభాతవార్త

అభం శుభం తెలియని అమాయక పేదలను వెట్టి చాకిరి చేయించుకుని వారి పేరుతో వచ్చిన డబ్బులు ప్రావిడెంట్ ( పిఎఫ్) పేరుతో కదుతున్నానని మాయ మాటలు చెప్పి శానిటేషన్ కార్మికులు పొట్టగొట్టి లక్షలాది రూపాయలు నిధులు కాంట్రాక్టర్ స్వాహా చేశారని కార్మికు లు ఆరోపిస్తున్నారు. పిఎఫ్ పేరుతో ఈఎస్ఐ పేరుతో డబ్బులు కట్ అవుతున్నాయని చెబుతున్నారు తప్ప ఖాతాలో జమ కావటం లేదని కార్మికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈతంతు గత రెండేళ్ల నుంచి కొనసాగుతుందని అడిగేవాడు ఎవడో లేక పోయేసరికి మమ్మల్ని వెట్టి సాకిరి చేయించుకొని ఇచ్చే నెలవారీ అతికొద్ది జీతం సకాలంలో ఇవ్వకుండా మూడు నెలలుగా చెల్లించడం లేదని వచ్చినప్పుడు ఇచ్చే కొద్ది జీవితంలో ప్రావిడెంట్ ఫండ్ పేరుతో ఈఎస్ఐ ల పేరుతో ఒక్కొక్కరి దగ్గర రూ 5,100 లు కట్ చేస్తున్నారని కార్మికుల నుండి ఆరోపణలు వస్తున్నాయి. ఈ విధంగా నెలవారి కాంట్రాక్టర్ పిఎఫ్ ఈఎస్ఐ ల్ పేరుతో రెండేళ్ల నుండి లక్షలాది రూపాయలు మా పొట్టలు కొట్టి స్వాహా చేశాడని శానిటేషన్ కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిఎఫ్ పేరుతో రూ 72 లక్షల వసూలు : ప్రభుత్వ వైద్యశాలలో శానిటేషన్ పేరుతో కార్మికులను ప్రైవేట్( టెండర్ ద్వారా) కాంట్రాక్టర్ నియమించుకుంటాడు. మూడేళ్ల పాటు ఈ టెండర్ దారుడు పరిధిలో నెలవారి తాత్కాలిక వేతనంతో నియమించుకుంటాడు.



ప్రభుత్వ జీవో 31 ప్రకారం ప్రతి కార్మికుడికి రూ15,600 రూపాయలు చొప్పున చెల్లించాల్సి ఉండగానెలకి ఇక్కడ రూ10,500 రూపాయలు చొప్పున మాత్రమే చెల్లిస్తున్నాడు. మిగతా రూ 5,100 లు పీఎఫ్ ఈఎస్ఐ పేరుతో కాంట్రాక్టర్ వసూలు చేస్తున్నాడు. ఈ లెక్కన కార్మికుల దగ్గర వసూలు చేసేది ఆ లెక్కల ప్రకారం ఎంత అన్నది ఈ విధంగాఉంది. సత్తుపల్లి నియోజకవర్గంలో సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో 23 మంది పెనుబల్లి ఆస్పత్రిలో24మంది కల్లూరు ఆసుపత్రిలో 14 మంది చొప్పున మొత్తం 61 మంది శానిటేషన్ వర్కర్లు పనిచేస్తున్నారు. వీరందరికీ నెలకి ఒక్కొక్కరి దగ్గర ప్రావిడెంట్ ఫండ్ పేరుతో రూ 3,090లు ఈఎస్ఐ ఫినాయిల్ సబ్బులు సరుకులు పేరుతో రూ 2,010 రూపాయలు చొప్పున ఈ విధంగా నెలకు ఒక్కొక్కరి దగ్గర రూ 5,010 రూపాయలు చొప్పున కట్ చేస్తున్నారు. అంటే పై మూడు హాస్పిటల్లోని 61 మంది కార్మికుల దగ్గర నెలకి రూ 3,11,100 లుచొప్పున వసూలు చేస్తున్నాడు అన్నమాట ఈ లెక్కన ఏడాదికి రూ 36 లక్షల 22 వేల రెండు వందల రూపాయలు అంటే ఈరెండేళ్ల కాలానికి 72 లక్షల నలభై నాలుగు వేల 400 రూపాయలు ఈ పేరుతో కాంట్రాక్టర్ వసూలు చేసి కార్మికుల ఖాతాల్లో జమ చేస్తున్నానని చెబుతున్నాడే తప్ప అట్టి ఖాతా నెంబర్లు అడిగితే కాంట్రాక్టర్ నిరాకరించడంతో దీంతో మాకు అనుమానాలు వచ్చి డబ్బులు జమవుతున్నాయా లేదా అని కార్మికుల్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్ బెదిరింపుల చూస్తుంటే మాకు అనుమానాలు కలుగుతున్నాయని మా పొట్టలు కొట్టి కాంట్రాక్టర్



పొట్ట నింపుకున్నాడని కార్మికులు లబోదిబోమంటున్నారు. ఇచ్చేది తక్కువ వేతనం కూడా సకాలంలో ఇవ్వకుండా ఎదురు తిరిగా అడిగిన వారిని బెదిరిస్తూ మాతో వెట్టి చాకిరి చేయించుకుంటూన్నాడని తాము అర్ధాకలితో అలమటిస్తూ న్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అమాయకులైన తమను ఎట్టి చాకిరీ చేయించుకొని ప్రావిడెంట్ ఫండ్ పేరుతో వసూలు చేసిన లక్షలాది రూపాయలు డబ్బులు తిరిగి ఇవ్వాలని అలాగే మూడు నెలల బకాయి జీతాలు చెల్లించాలనిరోడ్డెక్కి ఆందోళన చేయటానికి సమాయత్తంమవుతున్నట్లు కార్మికులు ప్రభాతవార్త కు చెప్పారు. హాస్పటల్ సూపర్డెంట్ వివరణ : కార్మికుల వేతనాలు పీఎఫ్ నిధులు జమ కావట్లేదని కార్మికుల ఆవేదనను సత్తుపల్లి పెను బల్లి సూపర్డెంట్లో వెంకటేశ్వర్లు కిరణ్ ల వద్ద శనివారం ప్రభాతవార్త ప్రస్తావించగా జనవరి నెల వరకు వారికి జీతాలు ఇచ్చామని ఇదంతా ప్రైవేటు ఏజెన్సీ చూసుకుంటుందని వారన్నారు.

## మత్స్యరైతులకు ముగిసిన నైపుణ్య శిక్షణ

కూసుమంచి, మార్చి 22 (ప్రభాతవార్త) :

మత్స్య రంగంపై క్షేత్రస్థాయి సందర్శన అను అంశంపై మూడు రోజుల క్షేత్రస్థాయి శిక్షణా కార్యక్రమం (3వ బ్యాచ్) 3వ రోజు శనివారం విజయవం తంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా నుంచి 10 మంది మత్స్య కారులు హాజరైనారు. కార్యక్రమంలో మత్స్యకారులు జాతీయ మత్స్య అభివృద్ధి మండలి హైదరాబాద్ ను క్షేత్రస్థాయిలో సందర్శించి జాతీయ మత్స్య అభివృద్ధి మండలి ద్వారా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాలైన చేపల సబ్సిడీ స్కీములను గురించి, రీ సర్కులేటరీ ఆక్వా కల్చర్ (ఆర్ఏఎస్), ఆక్వా ఫోనిక్ సిస్టమ్స్, బయోఫ్లాక్ టెక్నాలజీలలో రైతులు పాటించవలసిన మేలైన యాజమాన్య పద్ధతుల గురించి, వాటి లాభ, నష్టాల గురించి అక్కడ ఉన్న సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ ద్వారా సంక్షి ప్తంగా తెలుసుకున్నారు.

## పెద్దమ్మతల్లి ఆలయంలో పంచామృతాభిషేకం





పాల్వంచ రూరల్, మార్చి 22 - ప్రభాతవార్త:

మండలంలోని జగన్నాథపురం - కేశవాపురం గ్రామంలో వేంచేసిన కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మగుడిలో అన్నపూర్ణ సహిత కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయం శివాలయం ప్రతిష్ట జరిగిన మండలం పూర్తి అయినందున ఆలయంలో పంచామృతాలతో అభిషేకం, మూలమంత్ర హోమాలు, లక్ష్మీగణపతి హోమం, దక్షిణామూర్తి హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. ఖమ్మంకు చెందిన అవదానుల శివసంతోష్‌కుమార్ ధర్మ, కంభంపాటి చైతన్యకుమార్ శర్మ, తుంగతుర్తి కిషోర్‌శర్మ, ఆలయ ఈవో రజినికుమారి, దేవాలయ అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

## బ్లూ కోల్ట్స్, పెట్రోలింగ్ సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి:ఎస్పి





కొత్తగూడెం క్రైం, మార్చి 22 - ప్రభాతవార్త:

జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో బ్లూ కోల్ట్స్ మరియు పెట్రో కార్ విధులు నిర్వర్తించే సిబ్బందితో ఎస్పీ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతి ప్రాంతంలో రోడ్లపై సంచరిస్తూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. డయల్ 100 ఫోన్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చటంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఉన్నతాధికారుల సూచనలను పాటిస్తూ తమ విధులను క్రమశిక్షణతో నిర్వర్తించాలని తెలిపారు. ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి సిఐ శ్రీనివాస్, ఐటీ సెల్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ నాగరాజురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నారీ అంతర్గత శక్తే ఆయుధం: అదనపు కలెక్టర్





ఖమ్మం విద్యా విభాగం మార్చి 22, ప్రభాత వార్త:

ప్రతి ఐదుగురు ఇంజనీరింగ్, మెడికల్ గ్రాడ్యుయేట్లలో నలుగురు అమ్మాయిలు ఉండటం నారీ శక్తిని ప్రపంచానికి తెలుపుతోందని ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి అన్నారు. ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో భారత యువజన మంత్రిత్వ శాఖ అనుబంధ సంస్థ నెహ్రూ యువజన కేంద్రం ఆధ్వర్యంలో శనివారం జరిగిన "యువోత్సవ్"లో, ఛైర్మన్ డాక్టర్ నవీన్ బాబు, అకడమిక్ డైరక్టర్ అట్లూరి. వెంకటరమణ, ప్రిన్సిపాల్ డాక్టర్ బి. గోపాల్, ప్రోగ్రాం మేనేజర్ భానుచందర్‌తో కలిసి పాల్గొన్నారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి రంగాన్ని శాసిస్తున్న అమ్మాయిల వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని గెలుపే మంత్రంగా కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని దిశా నిర్ధేశం చేశారు. కళాశాల ఛైర్మన్ డాక్టర్ నవీన్ బాబు మాట్లాడుతూ నెహ్రూ యువజన కేంద్రం తమ కళాశాలలో ఈ స్థాయిలో యువోత్సవ్ నిర్వహించటం చాలా సంతోషం కలిగిస్తోందని, నిరంతరం చదువుతో పరిగెత్తుతున్న యువత తమకు ఇష్టమైన కళల్లో రాణించటం ద్వారా మరింత సానుకూల దృక్పథంతో ముందుకు దూసుకెళతారని అన్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరక్టర్ అట్లూరి. వెంకటరమణ ,ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాల్ , యన్. వై. కె ప్రోగ్రాం కన్వీనర్ భాను చందర్ పాల్గొన్నారు.

# మానవీయ దృక్పథంతో పనిచేసే అధికారి శిక్షణా సహాయ కలెక్టర్

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**వరదల సమయంలో అద్భుతమైన పని తీరు**

**ఖమ్మం జిల్లాలో అద్భుతమైన సేవలు**

**శిక్షణా సహాయ కలెక్టర్ వీడ్కోలు, సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, మార్చి 22, ప్రభాతవార్త**



విధుల నిర్వహణలో మానవీయ దృక్పథం చూపించే అధికారి శిక్షణా సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ అని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన శిక్షణా సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ వీడ్కోలు, సన్మానసభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రతి ఒక్క సివిల్ సర్వెంట్ 9 నెలల నుంచి 12 నెలల వరకు శిక్షణా కలెక్టర్ గా పని చేస్తారని అన్నారు. సివిల్స్ పరీక్షల్లో ఎంపికైన తర్వాత మొదటి రోజు ట్రైనీ కలెక్టర్ గా వచ్చినప్పుడు తనకు చాలా భయం వేసిందని కలెక్టర్ తన జ్ఞాపకాలను గుర్తు చేశారు. సెప్టెంబర్ నెలలో భారీ వరదల సమయంలో ప్రజలకు ఆహారం, త్రాగునీరు సరఫరా చేయడంలో ట్రైనీ కలెక్టర్ కీలక పాత్ర పోషించారని అన్నారు. ట్రైనీ కలెక్టర్ గా మోడల్ అంగన్ వాడి కేంద్రాల ఏర్పాటు, 10 ప్రభుత్వ పాఠశాలల్లో గార్డెనింగ్ ఏర్పాటు, 200 మంది పిల్లలకు ఉపయోగపడేలా కోడింగ్ ల్యాబ్ ఏర్పాటు, లైబ్రరీ నిర్మాణం, మహిళా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో కంప్యూటర్ల శిక్షణ, ఐటీ ల్యాబ్ ఏర్పాటు, పిల్లలకు ఐటీ శిక్షణ అందించడం వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించారని కలెక్టర్ ప్రశంసించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ ఐఏఎస్ శిక్షణలో భాగంగా ట్రైనీ కలెక్టర్ గా విధులు నిర్వహించాల్సి ఉంటుందని, ఇందులో భాగంగా మృణాల్ శ్రేష్ఠ మన జిల్లాకు వచ్చి ట్రైనీ కలెక్టర్ గా పని చేశారని తెలిపారు. పబ్లిక్ లైఫ్ లో పని చేస్తున్నప్పుడు పాటించాల్సిన విధి, విధానాలు శిక్షణ అధికారిగా మనం నేర్చుకుంటామని అన్నారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలను అర్థం చేసుకునే విధానం శిక్షణ కలెక్టర్ కు చాలా బాగా ఉందని అన్నారు. ప్రస్తుతం నియమ నిబంధనలతో పాటుగా ప్రజలకు మీరు ఎలా చేయాలో అని ఆలోచన దృక్పథంతో విధులు నిర్వహించాల్సి ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా శిక్షణా కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ మాట్లాడుతూ.. గత ఎనిమిది నెలల కాలంలో ఖమ్మం జిల్లాలో ట్రైనీ కలెక్టర్ గా చేయడం తన అదృష్టమని అన్నారు. పరిపాలనలో మానవ దృక్పథం ఎలా చూపించాలి, ప్రజలతో ఎలా ఇంటరాక్ట్ కావాలి, ప్రభుత్వ అధికారులు సిబ్బంది నుంచి అవసరమైన పని ఎలా చేయించు కోవాలి, ప్రజలకు మెరుగైన వసతులు కల్పనకు ఎలా కృషి చేయాలి వంటి అనేక అంశాలను జిల్లా కలెక్టర్, ఖమ్మం ఉన్నతాధికారుల, ప్రభుత్వ సిబ్బంది నుంచి నేర్చుకోవడం జరిగిందని అన్నారు. టీజీఓ సెక్రటరీ సత్యనారాయణ మాట్లాడుతూ.. రఘునాథపాలెం మండలంలో ఎన్నికల సమయంలో ఎంసిసి నిర్వహణ పర్యవేక్షణలో కలిసి పనిచేయడం చాలా మంచి అనుభవం అని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులతో ఓపికతో ఇంటరాక్ట్ అవుతూ వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేశారని అన్నారు. జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ.. రఘునాథపాలెం మండలంలో గ్రామ పంచాయతీలు పాలన అంశంలో రెగ్యులర్ గా తనిఖీలు చేసి మంచి పారిశుద్ధం ఉండేలా పర్యవేక్షి ంచారని అన్నారు. అనంతరం శిక్షణ కలెక్టర్ ను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు, ఉన్నతాధికారులు సన్మానించారు. ఈ వీడ్కోలు సమావేశంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, డిఆర్వో ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, కలెక్టరేట్ లోని జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం హాస్పిటల్‌లో లిఫ్ట్ కూలి రోగి మృతి

**సిబ్బందికి స్వల్పగాయలు**

**ప్రభాతవార్త, ఖమ్మం**

జిల్లా కేంద్రమైన ఖమ్మంలో శుక్రవారం రాత్రి ప్రైవేట్ హాస్పిటల్ లో లిఫ్ట్ కూలిన ఘటనలో మహిళ రోగి మృతి చెందింది. ముదిగొండ మండలం వనం వారి క్రిష్టపురం కు చెందిన సట్టు సరోజినమ్మ(60) బాలాజీ నగర్ ప్రసూన హాస్పిటల్ లో గుండె సంబంధిత వ్యాధికి శాస్త్ర చికిత్స చేసుకునేందుకు వచ్చింది. డాక్టర్లు ఆమెకు యాంజియో గ్రామ్ చేసి క్యాథలాగ్ నుంచి హాస్పిటల్ బిల్డింగ్ 4 వ ఫ్లోర్ నుంచి సెకండ్ ఫ్లోర్ కు వార్డు బాయ్ సహాయంతో స్ట్రేచ్చర్ పై లిఫ్ట్ లో తరలిస్తుండగా ఒక్కసారిగా లిఫ్ట్ లో సాంకేతిక లోపం సమస్య తలెత్తి గ్రౌండ్ ఫ్లోర్ లో పడి పోవడంతో సరోజినమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. లిఫ్ట్ లో రోగి సహాయకులుగా వచ్చిన ఇద్దరు వార్డు బాయ్ లకు స్వల్ప గాయాలయ్యాయి. లిఫ్ట్ లో చిక్కుకున్న మరో వార్డు బాయ్ దుర్గాప్రసాద్ ను లిఫ్ట్ ను బ్రేక్ చేసి రక్షించించారు.

## అమెరికా ప్రవేశ పరీక్షలలో నేహాశివాని ప్రతిభ

**ఖమ్మం విద్యా విభాగం మార్చి 22, ప్రభాతవార్త**



ఖమ్మం నగరానికి చెందిన రాజావాసిరెడ్డి నేహాశివాని అమెరికాలోని ప్రతిష్టాత్మక వెస్ట్ వర్జీనియా విశ్వవిద్యాలయంలో ఎండీ జనరల్ మెడిసిన్ విభాగంలో పీజీ సీటు సాధించారు. నిన్న విడుదల చేసిన ఫలితాలలో డా. శివాని ఈ ఘనత సాధించారు. ఖమ్మం విడివోస్ కాలనీ రెజొనేన్స్ స్కూల్లో పదవ తరగతి వరకు రెజొనేన్స్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివి, విజయవాడ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ప్రభుత్వ సిద్దార్థ మెడికల్ కళాశాల నుండి 2023 సంవత్సరంలో ఎం బి బి ఎస్ పూర్తి చేశారు. అమెరికాలో మెడిసిన్ పీజీ ప్రవేశ పరీక్షకు వివిధ దశలలో నిర్వహించే మెడికల్ లైసెన్సింగ్ ప్రవేశ పరీక్షలలో ఇంటర్వ్యూలో అత్యుత్తమ ప్రతిభను కనబరచి మొదటి ప్రయత్నంలోనే వెస్ట్ వర్జీనియా విశ్వవిద్యాలయంలో సీటు సాధించడం విశేషం. డాక్టర్ శివాని అమెరికాలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో ఇంటర్న్షిప్ చేసుకొని అపారమైన అనుభవాన్ని సాధించారు. అలాగే కార్డియాలజీ, పల్మనాలజీ విభాగాలలో అనేక పరిశోధనా ప్రాజెక్ట్ లు నిర్వహించి విద్యారంగంలో అంతర్జాతీయంగా ప్రతిభను చాటుకున్నారు. ఖమ్మంలోని రెజొనేన్స్, సర్వజ్ఞ విద్యాసంస్థల డైరెక్టర్స్ నాగేంద్ర కుమార్, నీలిమ కుమార్తె నేహాశివాని ఇంతటి అద్భుత ప్రతిభను కనబరచడం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు. డాక్టర్ శివాని మాట్లాడుతూ తనను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, అధ్యాపకులకు సన్నిహితులకు తన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శివాని తల్లిదండ్రులు మాట్లాడుతూ మొదటి ప్రయత్నంలోనే అత్యంత కఠినమైన యు ఎస్ మెడికల్ లైసెన్సింగ్ పరీక్షల్లో విజయం సాధించి ఈ సీటు సాధించడంతోపాటు నెలకు సుమారు 6,000 డాలర్స్ కు పైగా స్టైఫండ్ పొందడం పట్ల తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. తమ వద్ద చదివిన వేలాదిమంది మెడికల్ ఇంజనీరింగ్ లలో ఉన్నత స్థానాలకు చేరారని , తమ అమ్మాయి ఈ విజయం సాధించడం తమకు గర్వకారణంగా ఉందని అన్నారు.

## నోటరీ న్యాయవాద సంఘ కార్యవర్గం ఎన్నిక

**ఖమ్మం లీగల్, ప్రభాతవార్త**

ఖమ్మం జిల్లా నోటరీ న్యాయవాదుల సంఘం కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షుడిగా పారుపల్లి అమర్ చంద్, ఉపాధ్యక్షులుగా తోటకూరి శ్రీనివాసరావు, కన్నేటి వెంకట రమణారావు, నెలిబండ్ల రమాదేవి, ప్రధాన కార్యదర్శిగా కొండపల్లి శ్రీనివాస్ చౌదరి, సంయుక్త కార్యదర్శులుగా రాజవరం నారాయణ స్వామి, బొడ్డు రాములు, కోశాధికారిగా మందా రెడ్డెయ్య ఎన్నికయ్యారు. ఈసీ సభ్యులుగా తెల్లాకుల రవికిరణ్, సిద్ధిక్ అలీ, పాలవెల్లి వెంకటేశ్వర్లు, ఎండీ అన్సారీ, చెంగల వెంకట రమణారావు, గౌరవ సలహాదారుగా కొల్లి సత్యనారాయణను ఎన్నుకున్నారు. ఈ మేరకు శనివారం ఖమ్మంలో జరిగిన ఆ సంఘ సమావేశంలో వివరాలు వెల్లడించారు.

## పోలీసుశాఖలో ఆరోగ్య భద్రతా పథకం

**క్రైమ్ ఖమ్మం మార్చి 22 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖలో పనిచేస్తున్న సిబ్బందికి ఆరోగ్య భద్రత కల్పించడానికి కీలక నిర్ణయం తీసుకుంటూ సర్క్యులర్ విడుదల అయింది , పోలీస్ సిబ్బంది వారి ఆధారిత కుటుంబ సభ్యుల వైద్య ఖర్చుల పరిమితులకు సంబంధించిన మార్గదర్శకాలు జారీ చేసింది, ప్రధాన మార్పుల్లో భాగంగా పోలీస్ సిబ్బందికి మెడికల్ మేనేజ్మెంట్ కేసులకు సుమారు ఐదు లక్షల వరకు వర్తింపజేసే అవకాశం ఉంది, ఆరోగ్య భద్రత పురస్కరించుకొని టీఎస్ ఏవీఎస్ ద్వారా ప్రధాన వ్యాధులను పరిగణలో తీసుకుంటారు, ఈ నేపథ్యంలో సి ఏ బి జి క్యాన్సర్, న్యూరో సర్జరీ, కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ వాటికి సంబంధించి రెండు లక్షల వరకు ఖర్చు పెట్టుకోవడానికి ప్రభుత్వం వెసులుబాటు కల్పించినట్లు తెలుస్తోంది, ప్రభుత్వం నుండి పూర్తి సమాచార స్పష్టత కోసం వేచి ఉన్న విషయాలను పరిగణలో తీసుకొని పోలీసు సిబ్బంది వారి వ్యాధుల అవసరాల నిమిత్తం వినియోగించుకోవాల్సి ఉంటుంది, తక్షణమే అమల్లోకి వస్తున్న ఈ మార్పులను అన్ని ఎంపా నెల్డు హాస్పిటల్ లో అనుసరించాల్సి ఉంటుంది, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పోలీసు సిబ్బంది కి ముందుగా రూపొందించిన విధివిధానాలు మార్గదర్శకాలకు లోబడి అట్టి వ్యాధులకు వారి కుటుంబాల్లోని భార్యా పిల్లలు తల్లిదండ్రులు సహాయం భద్రతకు భరోసా కల్పిస్తూ పోలీస్ సిబ్బందిని చైతన్య పరచాల్సిన అవసరం ఎంతైనా ఉంది

## స్మార్ట్ కిడ్జ పాఠశాల వార్షికోత్సవం

**చిన్నారుల నృత్యాలతో హోరెత్తిన వార్షికోత్సవ సంబురం**

**హాజరైన టీజీ ఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు, డీఈవో సోమశేఖర్ శర్మ**

**ఖమ్మం, విద్యా విభాగం మార్చి 22, ప్రభాతవార్త**



స్మార్ట్ కిడ్జ పాఠశాల 13వ వార్షికోత్సవం శనివారం పాఠశాల మైదానంలో సంబురంగా జరిగింది. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య అధ్యక్షతన జరిగిన వార్షికోత్సవ సభలో తొలుత రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి కార్పోరేషన్ రాష్ట్ర చైర్మన్ మువ్వా విజయబాబు , జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ, ఫేమా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు, ట్రస్మా జిల్లా అధ్యక్షులు గుర్రం కాంతారావు, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య లు జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య అధ్యక్ష ఉపన్యాసంలో మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యను అందిస్తూ అన్ని రంగాలలో ఉన్నత శిఖరాలు అధిరోహించేలా తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ తో చదువుల్లో అగ్రభాగాన నిలుపుతూ సైన్స్ ఎక్స్పో, క్రీడా, సాంస్కృతిక, నేషనల్ ఒలంపియాడ్స్, మహనీయుల, పర్వదినాల నిర్వహణ తదితర అన్ని అంశాలలో అగ్రభాగాన నిలిచేలా నిత్యం ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ముఖ్య అతిథి రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ మువ్వా విజయబాబు మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో విద్యార్థులను ఉన్నతంగా అభివృద్ధి అయ్యేలా తీర్చిదిద్దడానికి పాఠశాల నిర్వహిస్తున్న కృషి అభినందనీయం అన్నారు. విద్యార్థుల మనోభావాల ప్రకారం విద్యను అందించడం ద్వారా వారిలో చురుకుదనం పెరిగి ఉత్తమంగా రాణించగలుగుతారని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను మార్కుల కోసం కాకుండా జ్ఞాన సముపార్జన కు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో చదువుతోపాటు నైపుణ్యాలను, వ్యక్తిత్వ వికాసాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు ఆల్రౌండర్లుగా ఎదగాలని ఆకాంక్షి ంచారు. ఫేమా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు సమాజానికి, తల్లిదండ్రులకు గౌరవం పెంచే విధంగా ఎదగాలని కోరారు. స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దడానికి పాఠశాల యాజమాన్యం నిర్వహిస్తున్న కృషి అభినందనీయమని తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యానికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు గుర్రం కాంతారావు , పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య , పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.